Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, ఆగస్టు 06, 2025 | సంపుటి - 20 | సంచిక 307 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

## ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం

## 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం

న్యూఢిల్లీ : ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది.



2



# ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం

## చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం

## ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మేడ్చల్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన

మిగతా 2లో

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం నిదర్శనం

## అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం

## బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు

## మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



ఖమ్మం : కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళు మనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిందో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా

2లో

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

## ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద

## జలప్రవాహానికి నలుగురు మృతి

## వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు

## సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా



డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జలప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20–25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు–న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.

2లో

# బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

## నేడు జంతర్ మంతర్ వద్ద భారీ ధర్నా

## గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ

## మంత్రి వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ వెల్లడి



న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మంగళవారం ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు.

మిగతా 2లో

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ : తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న

2లో



# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

## మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి

## 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్ : పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి.

2లో

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

## కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ

## అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం

## తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది

## ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం.

2లో

# బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి

## ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

## బీహారాతో దీనిని ప్రారంభించండి

## కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో కేటీఆర్ డిమాండ్



న్యూఢిల్లీ : భారతదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు

మిగతా 2లో

## ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం



పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ-హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ-లు ఏర్పాటు- చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు- తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

దేశ రాజధాని ఢిల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు- తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్-రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్-రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్-రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

# పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి. మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం-విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం - విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడించారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# అద్వానీ రికార్డు బ్రేక్

### అత్యధిక కాలం హోంమంత్రిగా అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్టు5 : ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు. దేశ చరిత్రలో ఎవరూ అందుకోలేని అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం కేంద్ర హోంశాఖమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా అమిత్ షా రికార్డు సృష్టించారు. ఇప్పటి వరకూ బీజేపీ అగ్ర నేత ఎల్‌కే అద్వానీ పేరుతో ఉన్న రికార్డును షా బద్దలు కొట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక అమిత్‌షా 2019లో కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు. ఆ తర్వాత జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చింది. దీంతో షా వరుసగా రెండోసారి కూడా హోంశాఖ బాధ్యతలనే స్వీకరించారు. దీంతో షా హోంశాఖ బాధ్యతలు స్వీకరించి నేటికి ఆరు సంవత్సరాల 64 రోజులు పూర్తైంది. దాదాపు 2,194 రోజులు అమిత్ షా హోం మంత్రిగా పనిచేశారు. ఫలితంగా బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ రికార్డును షా బద్దలుకొట్టారు. 1998-1999, 1999-2004 వరకూ ఎల్‌కే అద్వానీకేంద్ర హోం మంత్రిగా పనిచేసిన విషయం తెలిసిందే. దాదాపు 2,193 రోజులు అద్వానీ ఈ పదవిలో కొనసాగారు.

# బిఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం నిదర్శనం

తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడించారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ-, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరుపున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు- జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు- సమాచారం. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు- వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలను తరలిస్తున్నట్లు- తెలిపారు. బాధిత ప్రజలకు సాధ్యమైనంతగా అన్ని విధాలా సహాయం అందిస్తామన్నారు. అందరూ సురక్షితంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. మరోవైపు.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీఎం ధామీకి ఫోన్ చేసి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. కేంద్రం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ధరాలీ ఘటనలో బాధిత కుటుంబాలకు ప్రధాని మోదీ సంఘీభావం ప్రకటించారు. ముఖ్యమంత్రి పుష్కర్ ధామితో మాట్లాడి వివరాలు ఆరా తీసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో సహాయ బృందాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండే ధరాలీగ్రామం మెరుపు వరదలకు పూర్తిగా కొట్టుకు పోయింది. సముద్రం మీద పడిందా అన్న స్థాయిలో మేఘం వర్షించింది. దీంతో నీరు, అక్కడున్న మట్టి కలిసి భారీ ఎత్తున బురద వరద ధరాలిని కప్పేసింది. దీంతో ఇప్పుడు ఆ ప్రదేశం మరు భూమిని తలపిస్తోంది. చార్‌ధామ్ యాత్రికులు ఎక్కువగా ఈ గ్రామాన్ని సందర్శిస్తుంటారు. యాపిల్స్‌కు ప్రసిద్ధిగాంచిన ఉత్తరాఖండ్‌లోని హర్సిల్ లోయ ఇక్కడకు కేవలం 6 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఇది ఉత్తరాఖండ్‌లో మారుమూల ఉన్న అత్యంత రమ్యమైన ప్రదేశాల్లో ఒకటి. దీని సమీపం నుంచే భాగీరథి నది ప్రవహిస్తోంది. రిషికేశ్ నుంచి బయల్దేరి చంబా, ఉత్తరకాశీ, హర్సిల్ మీదుగా ఇక్కడికి వెళ్లవచ్చు. సముద్రమట్టానికి దాదాపు 2,680 మీటర్ల ఎత్తున ఈ ప్రదేశం ఉంది. ఇక్కడి నుంచి గంగోత్రి ధామ్ కేవలం 20 కిలోమీటర్ల దూరం. గ్రామం మధ్య నుంచి జాతీయ రహదారి వెళుతుంది. చార్‌ధామ్ సహా ఇతర తీర్థయాత్రల సీజన్‌లో ధరాలీ గ్రామానికి సందర్శకులు భారీ సంఖ్యలో వస్తుంటారు. ఇక్కడ పెద్ద సంఖ్యలో లాడ్జిలు, అతిథి గృహాలున్నాయి. తక్కువ ధరలకే వసతి లభిస్తుండటంతో.. యాత్రికులు వీటి వైపు మొగ్గుచూపుతారు. ఇక్కడి నుంచి 32 కిలోమీటర్ల దూరంలో నీలాంగ్ లోయ ఉంది. భారత్-టిబెట్ మధ్య వ్యాపారం జరిగే పాత మార్గం ఇక్కడి నుంచి వెళుతుంది. ఇక్కడ రాత్రిళ్లు బస చేయడానికి అనుమతి లేదు. ఈ ప్రదేశాలను వీక్షించాలన్నా అటవీశాఖ అనుమతి ఉండాలి. ఇక ధరాలీ సమీపంలోని హర్సిల్ లోయలో భారీ విస్తీర్ణంలో యాపిల్ తోటలున్నాయి. చార్‌ధామ్ యాత్రికులు గంగోత్రికి వెళ్లే సమయంలో ఇక్కడ ఉండేందుకు ఇష్టపడతారు. కేదార్ తాల్ ప్రదేశానికి ట్రెక్కింగ్‌కు వెళ్లేవారికి ఈ ప్రాంతం బేస్‌క్యాంప్‌గా ఉంటుంది. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు-చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు-కుపోయాయి. అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ-మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు-ంటారు. ఇక 5 సెంటీ-మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు-వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి



ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు- కేటీ-ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు- తెలిపారు. ముఖ్యంగా ఓట్లు- తొలగించేటటువంటి ప్రక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిలపక్షంగా ఏర్పాటు- చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు- వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు- కోల్పో వద్దన్నారు కేటీ-ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగిన పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

# బిసి రిజర్వేషన్లపై పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఆందోళన

బుధవారం జంతర్ మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు. బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, ధర్నా, గురువారం రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసుకోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో్ర స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమీషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమిషన్లు. రాష్ట్ర మంతా కమిషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఏఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు- ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆగస్టులో పెరగనున్న యూరియా వినయోగం

### మరో 3 లక్షల మెట్రిక్ టన్నులయూరియా అవసరం

### తక్షణం విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్5 : రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు-గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతోందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా మాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసినట్టు- పేర్కొన్నారు. ఎప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు- ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు.

# కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్

### లీకులు ఇచ్చి వార్తలు రాయించుకుంటున్నారు

### అసెంబ్లీలో చర్చ పెడితే ఎండగడతాం: కెటిఆర్



న్యూఢిల్లీ,ఆగస్ట్5 : కాళేశ్వరం నివేదికలో మొత్తం గ్యాస్, ట్రాష్ మాత్రమే తప్ప అందులో ఏమీ లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. 650 పేజీల పూర్తి నివేదిక ఎవరూ చదవక ముందే అడ్డమైన రోత వార్తలను రెండు పత్రికలు రాస్తున్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 655 పేజీల కమిషన్ నివేదికను 60 పేజీలకు కుదించడంలోనే కాంగ్రెస్ భాగోతం అర్థమైందని విమర్శించారు. 600 పేజీల్లో వారికి ఇష్టమైనవి లేవు అని, ఆ 60 పేజీల్లో మాత్రమే వారికి ఇష్టమైనవి ఉన్నాయని, అందుకే వాటిని మాత్రమే బయటపెడుతున్నారని ఆరోపించారు. ఢిల్లీలో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన సమావేశానికి కెటిఆర్ నేతృత్వంలో ప్రతినిధి బృందం హాజరైంది. ఈ సమావేశంలో కెటిఆర్‌తో పాటు– రాజ్యసభ సభ్యులు కె.ఆర్ సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్ పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీలో కెటిఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం నివేదికపై ప్రశ్నకు సమాధాన ఇస్తూ.. సాయంత్రం కమిషన్ రిపోర్ట్ వస్తే అర్ధరాత్రి ఆస్థాన మీడియాకు లీకులు ఇచ్చారని, తెల్లారి అబద్దాలను ప్రచారంలో పెట్టారని మండిపడ్డారు. దమ్ముంటే మొత్తం 655 పేజీల నివేదికను ప్రజల ముందు పెట్లాలని డిమాండ్ చేశారు. ఉద్దేశపూర్వకంగా కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని, అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా తమను అసెంబ్లీలో మాట్లాడనిస్తే ప్రభుత్వంతో ఫుట్‌బాల్ ఆడుకుంటామని అన్నారు. అసెంబ్లీలో తమ మైకులు కట్ చేయకుండా తమను మాట్లాడిస్తే ఎవరు నిజం చెబుతున్నారు... ఎవరు అబద్ధం చెపుతున్నారో తెలిసిపోతుందని, కాంగ్రెస్ పార్టీకి దమ్ముందా.. అంటూ కెటిఆర్ సవాల్ విసిరారు.

## పిల్లలను అమ్మే గ్యాంగులతో నమ్రతకు లింక్

### నమ్రత పోలీస్ కస్టడీలో పలు విషయాలు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్5 : సృష్టి అక్రమ సరోగసీ, ఐవీఎఫ్ శిశువుల కొనుగోలు కేసులో అరెస్టయిన డాక్టర్ నమ్రత ఐదు రోజుల కస్టడీలో పోలీసులు కీలక విషయాలను రాబట్టారు. పిల్లల్ని అమ్మే గ్యాంగులతో కూడా డాక్టర్ నమ్రతకు సంబంధాలు ఉన్నట్లు– విచారణలో తేలింది. మహారాష్ట్ర, అహ్మదాబాద్, ఆంధ్రాకు చెందిన పిల్లల్ని కిడ్నాప్ చేసే ముఠాలతో నమ్రతకు లింకులు ఉన్నాయి. పిల్లల్ని కొని అమ్ముతున్న నందిని, హర్ష, పవన్‌లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసుల కస్టడీలో వెల్లడైంది. గతంలోనూ పిల్లల్ని అమ్ముతూ నందిని ,హర్ష, పవన్ అరెస్ట్ కావడం గమనార్హం. ఒక్కొక్క పిల్లాడిని 3 నుంచి 5 లక్షల రూపాయలు ఇచ్చి డాక్టర్ నమ్రత కొనుగోలు చేసినట్లు– తెలిసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే దంపతులను సరోగోసి వైపు మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు– కస్టడీలో నమ్రత నిజం బయటపెట్టింది. నందిని, హర్ష, పవన్.. కలిసి కొన్ని ఏళ్ల నుంచి పిల్లల్ని అమ్ముతున్న గ్యాంగ్‌గా ఏర్పడ్డారు. హైదరాబాద్‌లో మరొక నాలుగు సెంటర్లకు కూడా పిల్లల్ని అమ్మినట్టు పోలీసులు గుర్తించారు. పెట్టీ– కేర్, హెడ్జ్ ,ఒయాసిస్, సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్లకు పిల్లలను అమ్మినట్లు– విచారణలో తేలింది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఉన్న పలు ఫెర్టిలిటీ– సెంటర్లతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నాయి. పిల్లల అమ్మకాలతో పాటు– యువతి, యువకులను ఈ గ్యాంగ్ ట్రాప్ చేసింది. యువతి, యువకుల వీర్యకణాలు, అండాలను సేకరించి అమ్ముకుంది. డాక్టర్ నమ్రత పెద్ద ఎత్తున ఈ గ్యాంగ్‌కు డబ్బులు ముట్ట జెప్పినట్లు– కస్టడీలో బయటపడింది. డాక్టర్ సదానందం సృష్టి కేసులో కీలక పాత్ర పోషించినట్లు– కూడా వెల్లడైంది. గాంధీ ఆసుపత్రిలో అనస్థీషియా డాక్టర్‌గా సదానందం కొనసాగుతున్నాడు. ప్రతి ఆపరేషన్ వెనుక సదానందం పాత్ర ఉన్నట్లు– పోలీసులు గుర్తించారు.

## బిజెపి వైపు బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేల చూపు

### త్వరలోనే పార్టీలో చేరుతారని ప్రచారం

హైదరాబాద్,ఆగస్ట్5 : కాళేశ్వరం కమిషన్ రిపోర్టుతో ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ పార్టీకి మరో సంక్షోభం వచ్చి పడింది. ఆ పార్టీకి చెందిన పది మంది మాజీ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. వీరు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నట్టు– సంకేతాలు కూడా ఇచ్చారు. అయితే ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో చిక్కిన నలుగురు మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి కూడా పార్టీలో బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అదే విధంగా ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు చెందిన కీలక నేతలు బీజేపీ వైపు చూస్తున్నట్టు– సమాచారం. ఈ నెల 9న నలుగురు మాజీ ఎమ్మెల్యేలు ఢిల్లీలో బీజేపీ కీలక నేతల బీఎల్ సంతోష్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకొనేందుకు రెడీ అయిపోయారని సమాచారం. వీరిలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే ఉన్నట్టు– తెలుస్తోంది. రెండో దఫాలో మరో ఆరుగురు బీజేపీలో చేరుతారని సమాచారం. అయితే బీజేపీతో ఇప్పటికే చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆపరేషన్ ఫాంహౌస్ కేసులో పాల్గొన్న నేతలంతా బీఎల్ సంతోష్‌తో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మరో మాజీ ఎమ్మెల్యేతో పాటు– మరో ఇద్దరు కీలక నేతలు కారు దిగుతారని సమాచారం.

## బండి సంజయ్‌కు మరోమారు సిట్ నోటీసులు

### 8న విచారణకు రావాలని ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్5 : తెలంగాణ పాలిటిక్స్‌లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆగస్ట్ 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వాలని సిట్ కోరింది. ఈ మేరకు విచారణకు హాజరు అవుతానని సిట్‌కు బండి సంజయ్ రిప్లై ఇచ్చినట్లు– తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ చేశారని పలుమార్లు బండి సంజయ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో ఆయన పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో దూకుడు పెంచిన సిట్ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకుల స్టే–టె–÷–మంట్లను రికార్డ్ చేసింది. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఫహీం ఖురేషి తదితర నేతల వాంగ్మూలాలను సిట్ నమోదు చేసింది. ఇందులో భాగంగా గతంలోనే బండి సంజయ్‌కు కూడా సిట్ నోటీ–సులు జారీ చేసింది. ముందస్తు షెడ్యూల్ వల్ల బండి సంజయ్ కు సిట్ విచారణకు హాజరు కాలేదు. దీంతో ఆగస్ట్ 8వ తేదీన విచారణకు హాజరు కావాలని తాజాగా సిట్ మరోసారి నోటీస్ జారీ చేసింది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు

### తీర్మానాన్ని ఆమోదించిన రాజ్యసభ

న్యూఢిల్లీ,ఆగస్టు 5 : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను మరో ఆరు నెలలు పొడిగించేందుకు మార్గం సుగమం అయింది. మంగళవారం రాజ్యసభ ఈ తీర్మానాన్ని ఆమోదించింది. ఉదయం, ప్రతిపక్షాల తీవ్ర నినాదాల మధ్య కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తీర్మానాన్ని ఎగువ సభలో ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 13న రాష్ట్రపతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద జారీ చేసిన మణిపూర్‌కు సంబంధించి ప్రకటన అమలులో కొనసాగింపు కింద అనే చట్టబద్ధమైన తీర్మానాన్ని సభ ఆమోదించింది. ఇప్పటికే జూలై 30న, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించేందుకు లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్ బిరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొన్ని రోజుల తర్వాత, ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించారు. దాదాపు రెండు నెలలుగా రాష్ట్రాన్ని పీడిస్తున్న హింస, రాజకీయ అస్థిరత మధ్య సింగ్ రాజీనామా చేశారు. దీంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 కింద అమలులోకి వచ్చే ఈ నిర్ణయం ప్రకారం.. రాష్ట్రపతి పాలన పొడగించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన భారత గెజిట్‌లో ప్రచురించబడిన ఈ ప్రకటన, మణిపూర్ శాసనసభ అధికారాలను పార్లమెంటుకు బదిలీ చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారాన్ని సమర్థవంతంగా నిలిపి వేస్తుందని పేర్కొంది. ఈ ఉత్తర్వు ప్రకారం, గవర్నర్ అధికారాలను ఇప్పుడు రాష్ట్రపతి ఉపయోగిస్తారు. రాష్ట్ర శాసనసభ అధికారాన్ని పార్లమెంటు– స్వీకరిస్తుంది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయలేనప్పుడు సాధారణంగా రాష్ట్రపతి పాలన విధిస్తారు. రాష్ట్రపతి పాలన విధించడం పార్లమెంటరీ ఆమోదానికి లోబడి ఆరు నెలల వరకు ఉంటుంది. ఈ కాలంలో, కేంద్ర ప్రభుత్వం పాలనను పర్యవేక్షిస్తుంది. కొత్త అసెంబ్లీని ఎన్నుకోవడానికి కొత్తగా ఎన్నికలు జరగవచ్చు. మణిపూర్‌లో జరిగిన అశాంతిలో ప్రధానంగా మెజారిటీ– మెయిటీ– కమ్యూనిటీ–, మైనారిటీ– కుకి–జోమి తెగల మధ్య ఘర్షణలు జరిగాయి. ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగ కోటాలు ఇంకా భూమి హక్కులకు సంబంధించిన వివాదాలపై ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ హింస వందలాది మంది మరణానికి దారితీసింది. సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. ఈ క్రమంలో అక్కడ శాంతిభద్రతలను కాపాడేందుకు కేంద్రం రాష్ట్రపతి పాలనకు మొగ్గుచూపింది.

## వాణిజ్య సంస్థ ఒప్పందంపై చర్చలకు అమెరికా ససేమిరా

### లోక్‌సభలో వెల్లడించిన కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

న్యూఢిల్లీ,ఆగస్ట్5 : భారత్ అల్యూమినియం, ఉక్కు, సంబంధిత ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధించిన క్రమంలో...దీనిపై ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందం కింద చర్చలకు రావాలంటూ భారత్ చేసిన అభ్యర్థనకు అమెరికా అంగీకరించలేదని కేంద్రమంత్రి జితిన్ ప్రసాద లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని విధించినట్లు– అగ్రరాజ్యం వాదించిందని లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. దిగుమతి సుంకాల విషయంలో డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ నిబంధనలను అమెరికా పాటించనందున.. భారత్ సైతం అదే స్థాయిలో చర్యలు తీసుకునే హక్కు కలిగి ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. స్టీల్, అల్యూమినియంపై అమెరికా సుంకాల విధింపును రక్షణాత్మక చర్యలుగా భారత్ భావిస్తోంది. డబ్ల్యూటీవో అగ్రిమెంట్స్ ఆన్ సేఫ్‌గార్డ్స్ కింద సంప్రదింపులకు లోబడి ఉండాల్సిన అంశంగా దీన్ని పరిగణిస్తోంది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై కొనసాగుతున్న చర్చల్లో భారత్ చురుకుగా పాల్గొంటోందని మంత్రి మరో సమాధానంలో తెలిపారు. రైతులు, దేశీయ పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటు–న్నట్లు– చెప్పారు. ఇదిలా ఉండగా.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది మార్చిలో చర్చలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు జరిగాయి. తుర్కియే, అజర్‌బైజాన్‌లతో వాణిజ్య, పర్యాటక కార్యకలాపాలను నిలిపివేయడం, పరిమితం చేయడం దిశగా కేంద్రం ఎటు–వంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. అయితే, తుర్కియే నుంచి దిగుమతుల విలువ 2023–24లో 3.78 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024–25 నాటికి 2.99 బిలియన్లకు తగ్గింది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన విషయం తెలిసిందే.

## మునుగోడుకోసం అవసమైతే మళ్లీ రాజీనామా

### మంత్రి పదవి ఇస్తే ప్రజలకు ఉపయోగ పడేది

### పదవిని అడ్డం పెట్టుకుని పైరవీలు చేసే రకం కాను

### మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

నల్లగొండ,ఆగస్టు 5 : కాంగ్రెస్ సీనియర్ నేత, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ప్రజల కోసం మళ్లీ రాజీనామాకైనా సిద్ధమేనని.. అవసరమైతే మునుగోడుకు మళ్లీ ఉప ఎన్నిక తెస్తానని హాట్ కామెంట్స్ చేశారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిత్వం నాది కాదని.. నాలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే ప్రజలకే మేలని అన్నారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి వచ్చేదని.. కానీ, నియోజకవర్గ ప్రజల కోసమే మునుగోడు నుంచి పోటీ చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తనకు పదవి వస్తే అది ప్రజలకే ఉపయోగపడుతుందని.. అందరిలా పైరవీలు చేస్తూ దోచుకునేవాడిని కాదని వ్యాఖ్యానించారు. రాజగోపాల్‌రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి కావాలా?మునుగోడు ప్రజలు కావాలా? అంటే మునుగోడు ప్రజలే కావాలని కోరుకుంటానన్నారు. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవులను అడ్డుపెట్టుకుని సంపాదించేవాడిని కాదు. నా స్వార్థం కోసం మంత్రి పదవిని అడగటం లేదు. మంత్రినైతే మంచి జరుగుతుందని మునుగోడు ప్రజలు భావిస్తున్నారు. భువనగిరి ఎంపీ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామన్నారు. పదవి ఇస్తారా? ఇవ్వరా? అనేది పార్టీ అధిష్ఠానం ఇష్టం. ఇతర పార్టీల నుంచి వచ్చిన వాళ్లకు, నా జూనియర్లకు కూడా ఇచ్చారు. ఎవరి కాళ్లో మొక్కి పదవి తెచ్చుకోవాలనుకోవట్లేదు. దిగజారి బతకడం నాకు తెలియదు. మళ్లీ త్యాగానికైనా సిద్ధం.. ఎంత దూరమైనా మునుగోడు ప్రజల కోసం వెళ్తా. నా నియోజకవర్గ ప్రజలు తలదించుకునే పని ఏనాడూ చేయనని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ప్రభుత్వానికి ఏదైనా వ్యతిరేకంగా మాట్లాడితే మంత్రి పదవి రాలేదని మాట్లాడుతున్నానని అంటున్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ– చేస్తే మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం చెప్పినా కూడా మునుగోడు ప్రజల కోసం ఇక్కడ నుండే పోటీ– చేశానని చెప్పారు. పదవిని అడ్డుపెట్టుకుని కోట్లు సంపాదించే వాడికి పదవి కావాలి కానీ.. నాలాంటి వారికి ప్రజలే ముఖ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడే తనకు మంత్రి పదవి హామీ ఇచ్చారని.. ఆ తర్వాత ఎంపీ ఎన్నికల సమయంలోనూ అలాంటి హామీనే ఇచ్చారంటూ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు గుర్తు చేశారు. పదవి ఇస్తారా.. ఇవ్వరా అనేది మీ ఇష్టం.. సీనియర్ నేతనే కాబట్టి మంత్రి పదవి ఆశించడంలో తప్పులేదంటూ మనసులో ఉన్నది చెప్పానని అన్నారు.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణను పట్టించుకోని కాంగ్రెస్

### బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు

పెద్దపల్లి,ఆగస్టు 5 : కాళేశ్వరం నివేదిక లీకులను పట్టించుకోమని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం నివేదిక పెట్టిన తర్వాతే స్పందిస్తామని, కాళేశ్వరం నివేదిక ప్రభుత్వానిదా..కాంగ్రెస్‌దా అని చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. మొదటి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బిజెపి చెబుతుందన్నారు. సిబిఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందన్నారు. నిజాయితీగా,చిత్తశుద్ధితో విచారణ జరగాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని, బిసి జాబితాలో ముస్లింలను కలపొద్దని కాంగ్రెస్ ను కోరారు. కాంగ్రెస్ కు బిసిలపై ప్రేమ ఉంటే మహేశ్వర్ గౌడ్ ముఖ్యమంత్రిని చేయాలని రాంచందర్ రావు పలుమార్లు డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

## నాగారం భూదాన్ భూములపై విచారణ

హైదరాబాద్,ఆగస్ట్5 : నాగారంలోని భూదాన్ భూములపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు ఉపసంహరించుకోవాలని పోలీసులు బెదిరిస్తున్నారని పిటిషనర్ రాములు కోర్టుకు తెలిపారు. కానిస్టేబుల్ కోర్టు ముందు హాజరుకావాలని న్యాయమూర్తి గత విచారణ సందర్భంగా ఆదేశించారు. దీంతో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మంగళవారం న్యాయమూర్తి ఎదుట విచారణ హాజరయ్యారు. సీఐ వెంకటేశ్వర్లు ఆదేశం మేరకు పిటిషనర్‌కు ఫోన్ చేశానని కానిస్టేబుల్ కోర్టుకు తెలిపారు. విలేజ్ హిస్టరీ రికార్డులో వివరాల నమోదు కోసం రాములుకు ఫోన్ చేసినట్టు– పేర్కొన్నారు. విత్‌డ్రా చేసుకోవాలని పిటిషనర్‌ను ఎందుకు బెదిరిస్తున్నారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి ఫిర్యాదులు మరోసారి రావొద్దని ఉన్నత న్యాయస్థానం హెచ్చరించింది.

## మరుభూమిని తలపిస్తున్న ధరాలి గ్రామం

### సహాయక చర్యలకు రంగంలోకి దిగిన ఆర్మీ

డెహ్రాడూన్,ఆగస్ట్5 : ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు సృష్టించిన బీభత్సంతో ధరాలీ గ్రామం మరుభూమిని తలపిస్తోంది. ఈ క్రమంలో ఆర్మీని రంగంలోకి దించారు. సహాయకచర్యల్లో వారు వెంటనే దిగిపోరులను రక్షించే పనిలో పడ్డారు. ఇకపోతే భారీ ఎత్తున బురద వరద ధరాలీని కప్పేసింది. దీనికి సంబంధించి వెలుగులోకి వచ్చిన ఒక వీడియో హృదయాలను కలచివేస్తోంది. దూసుకొస్తున్న జలప్రవాహాన్ని తప్పించుకునేందుకు.. సహాయం కోసం ఆర్తనాదాలు చేసుకుంటూ కొందరు పరుగులు తీసిన దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆ ప్రకృతి విలయం వారితో సహా అన్నింటిని జలసమాధి చేసింది. ఈ ఘటనలో ఇప్పటివరకు పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సహాయ చర్యలు చేపడుతున్నాయి. పర్వత సానువుల్లో ఉన్న ధరాలీ గ్రామంపై ఒక్కసారిగా జల ప్రవాహం విరుచుకుపడటంతో ఊరంతా అతలాకుతలమైంది. హోటళ్లు, నివాస భవనాలు కొట్టుకుపోయాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు– అధికారులు చెబుతున్నప్పటికీ.. ఆ సంఖ్య భారీగా పెరిగే అవకాశాలు ఉన్నట్లు– సమాచారం. ఘటన తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇండియన్ ఆర్మీ రంగంలోకి దిగింది. 150 మంది సైనికులను ఘటనాస్థలానికి పంపినట్లు– ఆర్మీ తన అధికారిక 'ఎక్స్'లో పేర్కొంది. హర్షిల్‌లోని ఆర్మీ క్యాంప్‌నకు దాదాపు 4 కి.మీ దూరంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిపింది. సమాచారం తెలుసుకున్న 10 నిమిషాల వ్యవధిలోనే సైన్యం అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు– ఎక్స్‌లో పేర్కొంది. ప్రస్తుతం ఆపరేషన్ కొనసాగుతోందని.. ఇప్పటి వరకు 20 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు– తెలిపింది. వారందర్నీ హర్షిల్‌లోని ఆర్మీ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు– తెలిపింది. మరోవైపు స్థానిక పోలీసులు, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గ్రామం మొత్తం బురద నీటితో నిండిపోవడంతో సహాయక చర్యలకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. మీటర్ల మేర పేరుకుపోయిన బురదను తొలగించి.. బాధితులను బయటకు తీసుకురావడం కత్తిమీద సాములా మారింది. మరోవైపు ఆకస్మిక వరదలకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన కుంభవృష్టి కారణంగానే ఒక్కసారిగా వరద ప్రవాహం ముంచుకొచ్చినట్లు– ప్రాథమిక అంచనాకు వచ్చారు. ధరాలీ ఘటన జరిగిన కొద్దిసేపటికే ఉత్తరకాశీలోని సుఖీ టోప్‌లోనూ మెరుపు వరదలు సంభవించాయి. దీంతో పలు ఇళ్లకు తీవ్ర నష్టం వాటిల్లగా.. మరికొన్ని కొట్టు–కుపోయాయి. ఈ విపత్తులపై ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ కాలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న గాలింపు

### కుప్వారాలో ఉగ్రస్థావరం గుర్తింపు

### భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

శ్రీనగర్,ఆగస్ట్5 : జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు ముమ్మరంగా ఆపరేషన్లు చేపడుతున్నాయి. తాజాగా కుప్వారాలో ప్రాంతంలో ఉగ్ర స్థావరాన్ని గుర్తించారు. దీనిలో పెద్దసంఖ్యలో ఆయుధాలు ఉన్నాయి. ఈ ఆపరేషన్‌కు నాగ్ని టాప్ అని పేరుపెట్టారు. పక్కా సమాచారం మేరకు సైన్యం, జమ్మూ కశ్మీర్ పోలీసులు, బీఎస్ఎఫ్ సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. ఈ విషయాన్ని చినార్ కోర్ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. ఇక్కడ ఒక తుపాకీ, 12 గ్రనేడ్లు, రెండు మ్యాగ్జైన్‌లు, ఇతర పేలుడు పదర్థాలు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే కుల్గాంలో నాలుగు రోజులుగా జరుగుతున్న ఆపరేషన్ అఖాల్‌లో ఇప్పటివరకు ముగ్గురు ఉగ్రవాదులను దళాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. మంగళవారం ఐదో రోజు కూడా ఇది కొనసాగుతోంది. ఇక 'ఆపరేషన్ మహాదేవ్'లో పహల్గాం నరమేధానికి పాల్పడిన ఉగ్రమూకను మట్టు–పెట్టిన కొన్ని రోజుల్లోనే ఈ సైనిక చర్యలు చోటు–చేసుకోవడం గమనార్హం. జులై 30వ తేదీన ఆపరేషన్ శివ్‌శక్తిలో ఇద్దరు చొరబాటు– దారులను భద్రతా దళాలు హతమార్చాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దయి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా భారీ ఆయుధ డంప్ దొరకడం గమనార్హం.

## రాహుల్ వ్యాఖ్యలు సమర్థనీయమే

### ఇండియా కూటమి పార్టీల మద్దతు

న్యూఢిల్లీ,ఆగస్ట్5 : భారత్ జోడో యాత్ర సమయంలో దేశ సైన్యంపై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని సుప్రీంకోర్టు సోమవారం మందలించింది. అయితే రాహుల్‌పై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు నిరాధారణమైనవని, రాహుల్ వ్యాఖ్యలు సరైనవేనంటూ ఇండియా కూటమిలోని పలు పార్టీలు అభిప్రాయపడ్డాయి. జాతీయ అంశాలను ప్రశ్నించే బాధ్యత రాజకీయ పార్టీలకు ఉంటుందని నొక్కి చెప్పాయి. ఈ అంశంపై ఇండియా కూటమిలోని పలు పార్టీలకు చెందిన సభాపక్ష నేతలు సమావేశమై చర్చించారు. రాజకీయ పార్టీల ప్రజాస్వామ్య హక్కులకు విరుద్ధంగా న్యాయస్థానం అసాధారణమైన వ్యాఖ్యలు చేసింది. దీన్ని అన్ని పార్టీల నేతలూ అంగీకరించారు.

# సంపాదకీయం

## కన్నడనాట అత్యాచార కాండ!

ధర్మస్థలి....ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసిపోయాయి. ముఖ్యంగా కర్నాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధ్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికీ ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించినా అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అవసరం. ఇలాంటి దగుల్బాజీల పాపం పండి జైలు శిక్ష పడింది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్‌డిఎ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కూడా నేతలు స్పందించలేదు. ప్రజల్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా  భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడింది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితునికి శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేకపోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయలు జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడింది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారిపోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోలను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కనబర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండింది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసిపోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు



### కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లుచర్చ

మహబూబ్‌నగర్,ఆగస్టు5 : ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్‌ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్‌ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్‌ఎస్‌లో పరిణామాలు చూస్తుంటే పొత్తు పెట్టు-కున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్‌ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనామా చేశానని చెప్పుకొచ్చారు. మంగళవారం గువ్వల బాలరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చంపేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్‌ఎస్‌కు ఉందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్‌ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్‌ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్‌ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్‌ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించిందని గువ్వల బాలరాజు మాట్లాడుతు న్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనినిబట్టి ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే జిల్లాకు చెందిన సిఎంగా రేవంత్ ఉండడంతో ఆయన అటువైపు మొగ్గు చూపుతున్నారని కూడా ప్రచారం. మొత్తంగా ఎటు వెళ్లినా ఇప్పటికిప్పుడు గువ్వలకు వచ్చే ఉపయోగం ఏమీ ఉండకపోవ్చు.


## బీహార్ ఓటు సవరణపై నిరసనలు

### పార్లమెంట్ ముందు ఇండియా కూటమి ఆందోళన

న్యూఢిల్లీ,ఆగస్టు5 : బీహార్‌లో ఎస్‌ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పలువురు ఇండియా బ్లాక్ నేతలు పార్లమెంటులో నిరసన చేపట్టారు. ఎస్‌ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరుసగా పదవరోజైన మంగళవారం కూడా ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి.  పార్లమెంట్ మకరద్వారం సమీపంలో చేపట్టిన నిరసనలో వామపక్షాలు, డిఎంకె, టిఎంసి ఎంపిలు సహా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొన్నారు.  'మన ఓటు-. మన హక్కు. మన పోరాటం', 'ఎస్‌ఐఆర్- సైలెంట్ ఇన్విజబుల్ రిగ్గింగ్' అని రాసి వున్న బ్యానర్లు ప్రదర్శించారు. 'స్టాప్ ఎస్‌ఐఆర్' ప్లకార్డులు, పోస్టర్లను ప్రదర్శించడంతో పాటు- పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో ఓటర్ల ఓటు-హక్కును తొలగించడం లక్ష్యంగా ఇసిఐ కసరత్తు చేపడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎస్‌ఐఆర్‌పై చర్చ చేపట్టాలంటూ పార్లమెంట్ ఉభయ స భల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే.  అయితే జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణించడంతో సోమవారం ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టలేదు.

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

న్యూఢిల్లీ,ఆగస్టు5  : జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు- సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల పక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.




## జలహక్కులపై ఉమ్మడి కుట్రలు

అరువై ఏండ్ల పాటు ఉమ్మడి పాలకులు నీళ్లు ఇవ్వకనే తెలంగాణ వాకిలి పొక్కిలైంది. తలాపున పారే కృష్ణా, గోదావరి నీళ్లు తెలంగాణ బీళ్లను తడపకుండా, ఈ గడ్డపై నిలవకుండా.. పడ్డ చినుకు పడ్డట్టుగా తరలించుకుపోయిన కుట్రల ఫలితంగానే తెలంగాణ వలసబాట పట్టింది. కరువుకు.. రైతన్నల ఆత్మహత్యలకు నెలవైంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల్లో నదీజలాల హక్కులు ప్రధానంగా నిలిచాయి. ఉద్యమనేత కేసీఆర్ సారథ్యంలో సీమాంధ్ర పాలకుల జల కుట్రలను బట్టబయలు చేసి, కాలరాయబడిన హక్కులను అవిశ్రాంత పోరాటంతో తెలంగాణ తిరిగి సాధించుకున్నది. చెరువుల పూడిక తీసుకున్నది. మూలకుపడ్డ ప్రాజెక్టులను పట్టాలెక్కించింది. కృష్ణమ్మ, గోదారమ్మను ఒడిసిపట్టింది. మొత్తంగా పదేండ్ల స్వరాష్ట్రంలో జల ఫలాలను తెలంగాణ పల్లె అనుభవించింది. నీటి వాటాలను పూర్తిగా వినియోగించుకునే ప్రణాళికలను సిద్ధం చేసుకున్నది. రాష్ట్రం ప్రగతిపథంలో పరుగులు తీస్తున్న వేళ మళ్లీ ఇప్పుడు ఉమ్మడి కుట్రలకు తెరలేచింది. తెలంగాణ జల హక్కులను కబళించే పన్నాగాలకు పదునెక్కింది. దాని పేరే పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు. సూత్రధారి ఏపీ సీఎం చంద్రబాబు, పాత్రధారి కేంద్రంలోని బీజేపీ. ప్రేక్షకుడు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు సారథి రేవంత్‌రెడ్డి. 'ఏపీ అన్నింటికన్న దిగువనున్న రాష్ట్రం. ఏటా సముద్రంలోకి 3 వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయి. అందులో నుంచి 200 టీఎంసీల వరద జలాలనే బనకచర్లకు మళ్లించి రాయలసీమకు అందిస్తాం.' ఇదీ ఏపీ చెప్తున్న మాట. కానీ, వరద ఎక్కడి నుంచి వస్తున్నది? ఎందుకు పోతున్నది? మళ్లింపు వల్ల వచ్చే నష్టమేంటి? అన్నవే అసలు ప్రశ్నలు. మొదటగా వరద ఎక్కడిదో తెలుసుకుందాం. బచావత్ ట్రిబ్యునల్ గోదావరి బేసిన్‌ను 12 సబ్‌బేసిన్లుగా విభజించింది. ఆ తర్వాత 75 శాతం డిపెండబులిటీ అంటే కనీసం నాలుగేండ్లలో మూడేండ్ల పాటు కచ్చితంగా వచ్చే వరద ప్రవాహాలు. ఆ ప్రకారం గోదావరిలో ఏటా ఎంత నీరు అందుబాటులో ఉంటుందో లెక్కగట్టింది. ఆ జలాలన్నింటినీ బేసిన్‌లోని ఉమ్మడి ఏపీతో పాటు, పూర్వ మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలకు వాటి వాటి పరీవాహక ప్రాంతం ఆధారంగా పంపిణీ చేసింది. 2023లో సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం) గోదావరిలో ఎంత నీరుందనే దానిపై అధ్యయనం చేసింది. ఆ గణాంకాలు తేల్చిందేమంటే 75 శాతం డిపెండబులిటీపై గోదావరిలో నీటిలభ్యత 3,396.9 టీఎంసీలు. 50 ఏండ్ల సగటు నీటి లభ్యత 4,535.1 టీఎంసీలు. ఈ లెక్కన మిగులుతున్నది 1138.2 టీఎంసీలు. వాస్తవంగా ఇది మిగులు కాదు. ఇవి బేసిన్‌లోని రాష్ట్రాలు వినియోగించుకోని నికరజలాలే. ఉమ్మడి ఏపీకి ట్రిబ్యునల్ 1,486 టీఎంసీలను కేటాయించింది. అందులో తెలంగాణ వాటా 968 టీఎంసీలు, ఏపీ వాటా 531 టీఎంసీలు. అయితే, రాష్ట్ర ఏర్పాటు నాటికీ తెలంగాణ తన వాటాలో కనీసం 200 టీఎంసీలను కూడా వినియోగించుకోని దుస్థితి. అలాగే ఛత్తీస్‌గఢ్ కూడా తన వాటా 400 టీఎంసీలను ఇప్పటికీ వినియోగించుకోవడం లేదు. మహారాష్ట్ర కూడా అంతే. అందుకే గోదావరిలో వరద కనిపిస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ నీటి నిల్వ సామర్థ్యం పెంచుకున్నది. కాళేశ్వరం ద్వారానే 141 టీఎంసీల రిజర్వ్ కెపాసిటీ పెరుగగా, 400 టీఎంసీలకు పైగా వినియోగించుకునే వ్యవస్థలను ఏర్పాటుచేసుకుంది. ఇవికాకుండా సమ్మక్కసాగర్ 44, సీతమ్మసాగర్ 67 టీఎంసీలు మొత్తంగా నికర వాటాలో 824 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రణాళికలను సిద్ధం చేసింది. భవిష్యత్తు అవసరాల కోసం ఒక 144 టీఎంసీలను రిజర్వ్ చేసి పెట్టుకున్నది. ఛత్తీస్‌గఢ్ కూడా ఇటీవల సుబోధ్‌ఘాట్ ద్వారా 90 టీఎంసీలు, మహానది-ఇంద్రావతి లింక్ ద్వారా 150 టీఎంసీలను వినియోగించుకునేలా ప్రాజెక్టులను రూపకల్పన చేసుకున్నది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్టులన్నింటి ద్వారా నీటి వినియోగం పెరిగితే ఆ మేరకు జలాలు దిగువకు పోవన్నది కండ్లముందు కనబడుతున్న సత్యం. వరద మాటున ఏపీ జలాల వినియోగానికి అంగీకరిస్తే తెలంగాణకే కాదు, బేసిన్‌లోని అన్ని రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీనే కండ్లముందు కనబడుతున్న సజీవ సాక్ష్యం. రేపటి రోజున బనకచర్ల కూడా మరో పోతిరెడ్డిపాడులా మారుతుంది. బనకచర్ల ద్వారా ఒక్క గోదావరినే కాదు, కృష్ణా జలాలను కబళించేందుకు ఏపీ ప్రణాళికను సిద్ధం చేసుకున్నది. సాగర్ కుడికాలువ 80 కిమీ వద్ద బొల్లాపల్లి రిజర్వాయర్‌ను కట్టనున్నది. పేగులు తెగుతున్నా కొట్లాడారు. విలీనం వల్ల కోల్పోయిన జల హక్కులను సెక్షన్-3 సాధించడం ద్వారా తెలంగాణకు తిరిగి దక్కేలా చేశారు కేసీఆర్. ప్రాజెక్టులను పూర్తిచేశారు. జల ఫలాలను అందించారు. ఇప్పుడు బనకచర్లపైనా గర్జిస్తున్నది కేసీఆర్ సారథ్యంలోని ఆ బీఆర్‌ఎస్ సైన్యమే. జల కుట్రలను నిలదీస్తున్న తీరే అందుకు నిదర్శనం. ఏపీ, కేంద్రం, రేవంత్ సర్కార్లకు ఎదురొడ్డి పోరాడుతున్నది కేసీఆర్ ఆశయసాధకులే. నాడైనా, నేడైనా, రేపైనా తెలంగాణ జల హక్కులను కాపాడేది, అందుకోసం బరిగీసి కొట్లాడేది ఒక్క బీఆరెస్సే. ఒక్క కేసీఆరే.

## అసుర భంజనం అమర రంజనం

శుక ఉవాచ- పరీక్షిన్మహారాజా! ఒకనాడు అరిష్టుడు (మూర్తీభవించిన అశుభం, ఉపద్రవం) అనే అసురుడు అచ్యుతు-కృష్ణునికి అరిష్టం కలిగించాలని వృషభ రూపం ధరించి, అహంకారంతో మహావేగంగా నందవ్రజం- మందపై అమాంతంగా విరుచుకుపడ్డాడు. గొల్లలూ, ఎద్దులూ, ఆవులూ, దూడలూ సర్వం చెల్లాచెదరు కావడం వల్లవ వీరుడు హరి పరికించాడు. తల్లడ పడి గొల్లలందరూ శౌరిని శరణు వేడారు. నందుపట్టి దానవుని కొమ్ములు పట్టి వానిని మట్టి కరిపించి, వాని కొమ్ము పీకి దానితోనే వాణ్ని చితకకొట్టాడు. అసురుడు పస చెడి ఉసురులు- ప్రాణాలు విడిచాడు. విబుధులు- వేల్పులు హరిపైవిరివిగా విరుల వానలు కురిపించారు. 'వృషః, వృషభః' అనగా ఇహ- పర సర్వసుఖ ఫలాలను వర్షించే 'ధర్మం'. ఇక్కడ ధర్మంగా చలామణి అయ్యే అధర్మమే వృషభాసురుడు. ధర్మ ఆభాస, ధర్మంగా తోచే అధర్మం- మేక వన్నె పులి, పయోముఖ విషకుంభం! భగవద్, భక్తి విరుద్ధ ధర్మంలో అసురత్వం నివాసముంటుంది. బలరామకృష్ణులు నందగోకులం- బృందావనంలో భద్రంగా ఉన్నారని నారద మునీంద్రుని వలన విన్న, హింసకు మారుపేరైన కంసుడు దేవకీ వసుదేవులను ఇనుప సంకెళ్లతో బంధించాడు. రామకేశవులను హత మార్చడానికి కేశి అనే రేగాము-రాక్షసుని గోకులానికి పంపాడు. అనంతరం మంత్రులను, మావటివాంద్రను, చాణూర ముష్టికులనే దుష్టులైన మల్లయోధులను పిలిపించి వారితో ఇలా పలికాడు%



ఆధ్యాత్మికం

# ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపును ప్రజలు వినియోగించుకోవాలి

◆ ఆగస్టు 8 వరకు సమీకృత కలెక్టరేట్‌లో ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంపు నిర్వహణ ◆ ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపును పరిశీలించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపును జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్, పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ మృతికి కారణం ఎమ్మెల్యే కవ్వంపల్లి ఇసుక క్వారే

◆ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



మానకొండూర్, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ మండలాద్యక్షుడు తాళ్ళపల్లి శేఖర్ గౌడ్ ఆద్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ..... మద్దికుంటలో ఇటీవల లారీని ఢీకొని మృతిచెందిన కెక్కర్ల సురేష్ కుటుంబ పరిస్థితిని చూసి తన హృదయం కలిచివేసిందన్నారు. గతంలోనే తండ్రి, అన్నా చనిపోగా కుటుంబాన్ని పోషిస్తూ ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న సురేష్ కూడా చనిపోవడంతో కడు దయనీయ స్థితిలో ఆ కుటుంబం ఉందని, నాలుగు రోజులౌతున్నా క్వారీ యాజమానులు సురేష్ మృతిపై స్పందించడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యుడు ప్రమాదంలో మరణిస్తే ప్రత్యేక బలగాలను లారీలకు కాపాలా పెట్టి అంబులెన్స్ ను పోలీస్ స్టేషన్లో పెట్టించేంత బలవంతులు ఎవరాని ఆరా తీయగా ఆ క్వారీ ఎమ్మెల్యే కవ్వంపల్లిదేనని ఇది తాను చేస్తున్న ఆరోపణలు కాదని అక్రమ ఇసుక దందా వెనుకున్నదెవరంటూ కొన్ని నెలల క్రితం పత్రికల్లో వచ్చిన కథనాలే ఇందుకు సాక్షాలన్నారు. మంత్రుల కార్యక్రమం అయ్యేంత వరకు ఆసుపత్రి నుండి సురేష్ మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్ళద్దంటూ ఎమ్మెల్యే కర్కశంగా వ్యవహరించాడమే కాక దహన సంస్కారాలకు ఏకాణ రూపాయి ఇవ్వకుండా బాదిత కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించలేదని ఆరోపించారు. ప్రజలు ఎమ్మెల్యేను చేస్తే ఇసుక దందాతో నియోజకవర్గాన్ని కవ్వంపల్లి సర్వ నాశనం చేశాడని ఇసుక లారీల వల్ల బయటకెళ్ళిన వ్యక్తి ఇంటికి చేరే వరకు కుటుంబీకులు భయంభయంగా బ్రతుకుతున్నారని, ఇసుక లారీలు అడ్డాగా పోచంపల్లి చౌరస్తా వద్ద బెల్టు షాపుల దందా నడుస్తుందని, క్వారీ నిభందనల ప్రకారం ఇసుక తరలింపుకు 5గంటల వరకే లారీలకు అనుమతి ఉంటుందని అర్థరాత్రి 12గంటలకు ఎక్కడ కూడా అనుమతి లేదని మీకు అనుమతి ఎక్కడి నుండి వచ్చిందంటూ ప్రశ్నించారు. సురేష్ మృతికి కారణం ఎమ్మెల్యే కవ్వంపల్లి ఇసుక క్వారీయేనని క్వారీలతో కోట్లు గడిస్తున్న కవ్వంపల్లి మృతుడు సురేష్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సురేష్ మృతిపై కేసును తారుమారు చేయకుండా లారీ యజమానులపై, క్వారీ యజమానులైన ఎమ్మెల్యే కవ్వంపల్లిపై భాగస్వాములందరిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక సిఐని డిమాండ్ చేశారు. పదకొండు రోజులనంతరం మానకొండూర్ వాగు పరివాహక ప్రాంత భాదిత ప్రజలతో ఇసుక క్వారీనీ ముట్టడించి క్వారీలను మూయించే వరకు బిఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లిని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, పిట్టల మధు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గుర్రం కిరణ్ గౌడ్, ఆడెపు రమేష్, అశోక్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఈటలను బద్నాం చేస్తే చూస్తూ ఊరుకోం..


◆ మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్



**జమ్మికుంట ఆగస్టు 5 (ది క్రైమ్ న్యూస్):** మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను బదనాం చేస్తే చూస్తూ ఊరుకోమని జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని గుర్తు చేశారు. కాళేశ్వరం నిర్మాణం పనుల్లో నాణ్యత లోపించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పి.సి.గోష్ కమిషన్ నిర్ణయించడం జరిగిందని వారు గుర్తు చేశారు. కమిషన్ చైర్మన్ ఇచ్చిన సమాచారాన్ని దాస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ నాయకులు కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని వారి సందర్భంగా ఎద్దేవా చేయడం చేశారు. ఈ కమిషన్ ఈటల రాజేందర్ కి ఎలాంటి సంబంధం లేదని చెప్పినప్పటికీ కూడా కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని తెలంగాణ ప్రజలు చూస్తున్నారని వారు గుర్తు చేశారు. 21 జూన్ 2019 సంవత్సరంలో కాళేశ్వరం ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం చేయడం జరిగింది. కాళేశ్వరం ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి, నిధులను కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఖర్చు చేశారని వారి సందర్భంగా గుర్తు చేశారు. ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం చేపట్టే సందర్భంగా ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా 6 సెప్టెంబర్ 2018 సంవత్సరం వరకు మాత్రమే ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని, అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని? వారు గుర్తు చేశారు. కాళేశ్వరం ఆర్థిక శాఖకు సంబంధం లేదని, కమిషన్ చైర్మన్ పి సి గోష్ తెలిపినప్పటికీ కూడా కాంగ్రెస్ నాయకులు కావాలని ఈటెల రాజేందర్ ను బదనాం చేస్తున్నారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ నాయకుడిగా ఈటెల రాజేందర్ ఎదుగుదల ఓర్వలేక కొంతమంది రాజకీయ నాయకులు ఈటల రాజేందర్ పైన కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఈటల రాజేందర్ ఎలాంటివారో తెలంగాణ ప్రజల అందరికీ తెలుసని వారి సందర్భంగా గుర్తు చేశారు. అతని పైన అబండాలు వేసేటప్పుడు ఆలోచించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందని మరొకసారి గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిజం తెలుసుకొని మాట్లాడవలసిన ఆవశ్యకం ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని నారాయణ, అల్లం విజయ్, అమర్, పున్నం చందర్, పాల్గొన్నారు.

## కళాశాలను సందర్శించిన విద్యామండలి ప్రత్యేకాధికారి

**ఇల్లంతకుట,ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రత్యేకాధికారి రమణా రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ సందర్శించారు. విద్యార్థుల హాజరు,అకడమిక్ రికార్డుల నిర్వహణ, డిజిటల్ తరగతుల నిర్వహణను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రభుత్వ వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ క్రమశిక్షణతో మెలిగి, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదిగేలా జీవితాన్ని మార్చేది విద్యే గనుక ప్రతి విద్యార్థి చదువుపైనే దృష్టి పెట్టాలని మార్గనిర్దేశం చేశారు. విజ్ఞానం, నైతికత, సామాజిక విలువలు పెంపొందేలా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న అధ్యాపకును అభినందించి విద్యార్థుల ప్రగతికి చర్యలు తీసుకుంటూ కళాశాల పరిపాలనలో నిబద్ధతను చూపుతున్న ప్రిన్సిపాల్ దేవరాజంను ప్రశంసలతో అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నయీమొద్దిన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు అండగా నిలవాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు అండగా నిలవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,నాన్న, పెదనాన్న ఫౌండేషన్ చైర్మన్ ధారావత్ రాజేష్ నాయక్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు రాజేష్ నాయక్ మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన,విద్యార్థుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు పాటుపడటం ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వి.సరిత,ఉపాధ్యాయుడు, సునీత, సంధ్యారాణి, ప్రవీణ్ కుమార్, శిరీష, యమున, సతీష్, 5వ వార్డ్ ఇంచార్జ్ ధరావత్ దేవేందర్, యాకయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక



**మంథని, ఆగస్టు 5, (ది క్రైమ్ న్యూస్):** ఈరోజు కమాన్‌పూర్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన సయ్యద్ సయ్యద్ అన్వర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మంథని రఘు మాట్లాడుతూ..సయ్యద్ అన్వర్ గారు అనేక సంవత్సరాలుగా పార్టీకి నిస్వార్థంగా సేవలందిస్తూ, కార్యకర్తలందరినీ ఒకే కుటుంబంగా ఏకతాటిపై నడిపిస్తూ, కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచి ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ వారి ఆదరణ పొందారని ప్రశంసించారు. అలాగే ఆయన తండ్రి సయ్యద్ ముజఫర్ మహమ్మద్ గారు పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం సుమారు 20 గుంటల భూమిని, మండల కేంద్రంలోని బస్టాండ్ కోసం ఒక గుంట భూమిని అందజేసిన విషయం గుర్తు చేశారు. ఇది వారి కుటుంబం ప్రజాప్రయోజనాల పట్ల ఉన్న నిబద్ధతకు నిలువెత్తు ఉదాహరణ అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు మంథని రఘు, కమాన్‌పూర్ టౌన్ అధ్యక్షుడు గుంజపడుగు రవి, మండల గౌరవ అధ్యక్షుడు గుంజపడుగు వెంకటేశు, నాయకులు బిజిగిరి ఆంజనేయులు, మండల యువజన అధ్యక్షుడు గుంజపడుగు సంతోష్, యువజన జనరల్ సెక్రటరీ బంధాన్ని చంద్రమౌళి, సమ్మెట శేఖర్, గుంజపడుగు చిన్ననది, పెద్దనది, గుంజపడుగు నరేష్, అనిల్, చెరుకు సుధాకర్, బొంబాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భీమా చేసుకొని కుటుంబాలకు బాసటగా నిలవండి..

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట ఆగస్టు 5 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు 10వేలు, 20వేలు, 50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా సి ఐ జి (కామన్ ఇన్ ట్రేస్ట్ గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చు అని ఆయన వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ శ్రీకాంత్, సిబ్బంది, సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పలువురు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం...

### - రైతు పొలంలో మట్టి కుప్పలు - ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని వైనం - రైతు కౌరు లింగారెడ్డి



**హుజురాబాద్ ఆగస్టు 5 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారి పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తాను సాగు చేసే పొలంలో మట్టి కుప్పలు పోశారని, తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని సింగపూర్ గ్రామానికి చెందిన రైతు కౌరు లింగారెడ్డి ఆరోపించారు. మండలంలోని సింగాపురం గ్రామం శివారులో కౌరు లింగారెడ్డి తన కూతురు భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అట్టి పొలం పక్కనే జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. కాగా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తను సాగు చేసే భూమిలో అర్ధరాత్రి జాతీయ రహదారి నిర్మాణం కోసం టిప్పర్లతో మట్టి పోశారని పేర్కొన్నారు. ఈ మట్టి కుప్పల కారణంగా సుమారు 20 గుంటల భూమి వరకు సాగు చేయలేక పోయానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై డిబిఎల్ కంపెనీ ప్రతినిధులకు, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. వెంటనే తన పొలంలో పోసిన మట్టి కుప్పలను తొలగించి, రహదారి భూమికి హద్దులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆగస్టు 28 వరకు ఏటిసి కోర్సులలో వాక్ ఇన్ ప్రవేశాలు

### - పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ బి.వెంకట్ రెడ్డి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆగస్టు 28 వరకు ఏటిసి కోర్సులలో వాక్ ఇన్ ప్రవేశాలు నిర్వహిస్తున్నామని పెద్దపల్లి ఐటిఐ ప్రిన్సిపల్ బి.వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఐటిఐ, ఆధునిక సాంకేతిక కేంద్రాలలో ఆగస్టు సెషన్ కు ఐటిఐ కోర్సులలో వాకింగ్ ప్రవేశాలు ప్రవేశాలు ప్రారంభించడం జరిగిందని అన్నారు. 8వ తరగతి పాసైన అభ్యర్థులు దరఖాస్తు చేసు కోవచ్చని, ఆగస్టు 01,2025 నాటికి 14 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐటిఐ ఏటీసీ కు వెబ్ ఆప్షన్ ల ద్వారా ఎంపిక అయ్యే అవకాశం ఉందని, ప్రతిరోజు ఆన్ లైన్ దరఖాస్తులు మధ్యాహ్నం 1 గంట వరకు పెట్టాల్సి ఉంటుందని, ఆగస్టు 28 వరకు దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. రిజర్వేషన్ నిబంధనలు ప్రకారం వెబ్ ఆప్షన్ల ప్రకారం సీట్లు కేటాయించపడతాయని ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్ మొబైల్ నెంబర్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇవ్వపడుతుందని అన్నారు. అభ్యర్థులు అవకాశాన్ని వినియోగించుకొని తగిన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ నందు సంప్రదించాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

# యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించిన తండ్రి కొడుకులకు అభినందనలు

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** యూరప్ ఖండంలోని అత్యంత ఎత్తైన శిఖరం మౌంట్ ఎల్బ్రోస్ 5642 మీ (18,150 అడుగుల) పర్వతాన్ని అధిరోహించిన పెద్దపల్లి జిల్లాకు చెందిన తండ్రి కొడుకులు వివేకానంద రెడ్డి, అతని తండ్రి మహిపాల్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తండ్రి కొడుకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెంటనరీ కాలనీకు చెందిన లెంకల మహిపాల్ రెడ్డి ఒక మాజీ సైనికుడు ఇంటర్నేషనల్ మౌంటనీర్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఇప్పటికే దాదాపు 12 పర్వతాలను అధిరోహించిన లెంకల మహిపాల్ రెడ్డి తన కొడుకును కూడా పర్వతారోహుకుడిని చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం పర్వతాన్ని అధిరోహించేలా శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణా నంతరం హిమాచల్ ప్రదేశ్ లోని పతాల్సు పర్వతాన్ని వివేకానంద రెడ్డి అధిరోహించడం జరిగింది. తనలో ఉన్న ఆసక్తి ని గమనించిన తండ్రి మహిపాల్ రెడ్డి శిక్షణను ఇచ్చి యూరప్ ఖండంలోనే అత్యంత ఎత్తైన శిఖరం అయినటువంటి మౌంట్ ఎల్బ్రోస్ (5642) పర్వతారోహణకు ఈనెల 28న రష్యాకు బయలుదేరడం జరిగింది అక్కడ చేరుకున్న వివేకానందకు ఐదు రోజుల శిక్షణ అనంతరం పర్వతాన్ని మూడవ తారీకు ఆదివారం రోజున అధిరోహించడం జరిగింది. అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ మాస్టర్ వివేకానంద రెడ్డి ఎంతో ధైర్య సాహసాలతో పర్వతాన్ని అధిరోహించి పర్వతంపై సే నోటు డ్రగ్స్ అనే బ్యానర్ ని ఆవిష్కరించడం జరిగింది . యువత మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలనేదే మహిపాల్ రెడ్డి యొక్క ముఖ్య ఉద్దేశం మహిపాల్ రెడ్డి అధిరోహించిన అన్ని పర్వతాలపై సే నోటు డ్రగ్స్ అనే నినాదాన్ని గట్టిగా వినిపించడం జరుగుతుంది, రాబోయే కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మన తెలంగాణ మరియు భారతదేశ కీర్తి పతాకాలను పర్వతాలపై ఎగురవేయాలని కలెక్టర్ తెలిపారు తమకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన గౌరవ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు మహిపాల్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగు అవసరాలకు సమృద్ధిగా యూరియా నిల్వలు

◆ ఆర్.ఎఫ్.సి.ఎల్ ద్వారా ఆగస్టు 6న 3 వేల మెట్రిక్ టన్నులు యూరియా పెద్దపల్లి జిల్లాకు స్టాక్ తరలింపు

◆ వారం రోజులలో జిల్లాకు చేరుకొనున్న మరో 3వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు

◆ యూరియా నిల్వల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో రైతుల సాగు అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లెదని, రైతులు అనవసర ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 2270 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు 6న ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి మనకు 3,000 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని, వారం రోజులలో అదనంగా మరో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందని కలెక్టర్ తెలిపారు. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని, రైతులు ఆందోళనతో యూరియాను అదనంగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రస్తుతం రైతుల డోసు ఎంత కావాలో అంతే కొనుగోలు చేయాలని, ప్రతి రైతు ఈ విధానాన్ని పాటించాలని అప్పుడే యూరియా పంపిణీ సాఫీగా సాగుతుందని అన్నారు.నాలుగు నెలలకు అవసరమైన యూరియా ఒకేసారి కొనుగోలు చే చేయవద్దని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని , పరిమితికి మించి యూరియా వాడవద్దని ఇది అత్యంత ప్రమాదకరమని అన్నారు .ప్రస్తుతం యూరియా కొనుగోలు చేసి నిల్వ ఉంచడం వలన దానిలో ఉన్న నత్రజని ఆవిరి చెందుతుందని, ప్రస్తుత డోస్ కి అవసరం మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాల్సిందిగా రైతులకు జిల్లా కలెక్టర్ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి

◆ గర్రెపల్లి పి.హెచ్.సి, రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఫార్మసి విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లుకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని



అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, ఆగస్టు 05 (ది క్రైమ్ న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద శామీర్ పేట కు చెందిన కీ. శే. వాసగౌని అశోక్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భార్య వాసగౌని అమృత గౌడ్, వాసగౌని విజయ్ గౌడ్- మయూరి దంపతులు, వాసగౌని ఇషాంత్ గౌడ్, వాసగౌని దుర్గాప్రసాద్ గౌడ్, వాసగౌని సంగీత గౌడ్, యాస్కి సత్యనారాయణ గౌడ్ ( మాజీ ఉప సర్పంచ్ ), వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# ఏఎంసీ చైర్మన్ వైనాల రాజుకు ఘన సత్కారం



**మంథని,ఆగస్ట్, 5 (ది క్రైమ్ న్యూస్):** కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఏఎంసీ చైర్మన్‌గా ఎన్నికైన వైనాల రాజును సంఘం మండల అధ్యక్షుడు మంథని రఘు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంథని రఘు మాట్లాడుతూ, వైనాల రాజు చిన్న వయస్సులోనే రాజకీయాల్లో ప్రవేశించి అనేక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారని,ఆయన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారనీ వైనాల రాజు రాజకీయ ప్రస్థానాన్ని చూచినట్లయితే 2007లో వార్డ్ మెంబర్‌గా, 2009లో ఉప సర్పంచ్‌గా, అదే సంవత్సరం మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, 2013-2018లో సర్పంచ్‌గా, 2017 నుంచి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, 2020- 2025లో సింగిల్ విండో డైరెక్టర్‌గా, 2021లో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, 2023లో కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడని. ఇప్పటి వరకు ఆయన చేపట్టిన ప్రతి పదవిలోనూ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటూ, నిష్ఠగా సేవలందించారని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. తాజా ఏఎంసీ చైర్మన్ పదవిలోను ఆయన అదే విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవహరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ సన్మాన కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు మంథని రఘు, కమాన్‌పూర్ టౌన్ అధ్యక్షుడు గుంజపడుగు రవి, మండల గౌరవ అధ్యక్షుడు గుంజపడుగు వెంకటేశు, నాయకులు బిజిగిరి ఆంజనేయులు, మండల యువజన అధ్యక్షుడు గుంజపడుగు సంతోష్, యువజన జనరల్ సెక్రటరీ బంధాన్ని చంద్రమౌళి, సమ్మెట శేఖర్, గుంజపడుగు చిన్నసది, పెద్దసది, గుంజపడుగు నరేష్, అనిల్, చెరుకు సుధాకర్, బొంబాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మేనిఫెస్టోలో జర్నలిస్టు సంక్షేమానికి చోటు కల్పించాలి

- బీహార్ తరహా రూ.15వేల పెన్షన్ ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి డబ్ల్యూజేఐ నేతల వినతి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వర్కింగ్ జర్నలిస్టులకు రూ.15వేలు ప్రతినెలా పెన్షన్ ప్రకటిస్తూ బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు తెలంగాణలో కూడా అమలు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జే ఐ) రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రారావును కలిసిన డబ్ల్యూ జే ఐ బృందం వినతిపత్రం సమర్పించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి బీహార్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రూ.6వేల నుండి పెన్షనును రూ.15వేలకు పెంచడం, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి రూ.15లక్షల ఆర్థిక సహాయముతో పాటు నామినికి రూ.15వేలు ప్రతీనెలా పెన్షను ఇవ్వడానికి అంగీకరించినదని తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సైతం బీహార్ తరహా జర్నలిస్టు సమ్మాన్ పెన్షన్ యోజన పథకాన్ని మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. తమలేఖను స్వీకరించిన రామచంద్రారావు సానుకూలంగా స్పందించినట్లు నరేష్ తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు జంగ సంపత్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పూసాల వెంకటేష్, తదితరులు ఉన్నారు.

# ఉజ్వల భవిష్యత్తు కోసమే శిక్షణలు

- ఉద్యోగాల సాధనకు దోహదం - మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్





రామగిరి, ఆగస్టు 05(ది క్రైమ్ న్యూస్):- శిక్షణలు ఉజ్వల భవిష్యత్తుకు ఉద్యోగాల సాధనకు ఎంతగానో దోహదం చేస్తాయని ఎడ్యునెట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ పై పట్టు సాధించాలని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ బి.విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. టాస్క్ సమన్వయంతో ఎడ్యునెట్ కంపెనీతో కళాశాల చేసుకున్న ఒప్పందం ప్రకారం కళాశాలలో చదువుతున్న ద్వితీయ,తృతీయ సిఎస్ఇ, సిఎస్ఎ విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికై పరీక్షను మంగళవారం నిర్వహించారు. నాలుగు బ్యాచ్ లలో రెండు వందల మందిని ఎంపిక చేసుకున్నారు. కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులు కళాశాలను వదిలి పోయే సమయం వరకు శిక్షణ లు ఇస్తారని, అనంతరం వీరికి ఎడ్యునెట్ కంపెనీతో పాటు టైఅప్ ఉన్న ఇతర కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. శిక్షణలో మిషన్ లర్నింగ్, డెటాసైన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, అడ్వాన్స్ టెక్నాలజీ ఇన్ అర్టిఫిషియల్ ఇంటలిజెర్స్ కోర్సులను వీరికి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏం.ఉదయ్ కుమార్, ఎడ్యునెట్ ట్రెయినర్ సుమిత్, విద్యార్థులు పాల్గోన్నారు.

# గురుకులలో ఐఐటీ, జెఈఈ అధ్యాపకులకై దరఖాస్తుల ఆహ్వానం

**తిమ్మాపూర్, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అల్లునూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ఐఐటి జెఈఈ నందు శిక్షణ ఇవ్వడానికి అర్హత,అనుభవం అధ్యాపకుల నండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూనియర్ లెక్చరర్స్ మాథ్స్ -3, ఫిజిక్స్ -2,పిజిటి సోషల్ స్టడీస్ -2,బయో సైన్స్ -2,ఖాళీలు ఉన్నట్లు తెలిపి సంబందిత సబ్జెక్టుల్లో పీజీ,బి.ఈడి అర్హత కలిగి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉండాలని, అర్హతలు గలవారు ఈనెల 8వతేదీన అల్లునూర్ గురుకుల కేంద్రంలో నిర్వహించే రాత పరీక్ష, డెమో, ఇంటర్వ్యూలకు తమ అసలు ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఎంపికైన వారికి జూనియర్ లెక్చర్లకి గంటకి 650 రూపాయలు, పిజిటిలకు నెలకి 18,200/- గౌరవ వేతనం ఇవ్వబడునని వివరాలకు7337349518 నెంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలిపారు.

# మానేరు బ్రిడ్జి యొక్క నాణ్యత పరిశీలన



**ముత్తారం.ఆగస్టు.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఓడేడు మానేరులో గత ప్రభుత్వంలో నిర్మించిన బ్రిడ్జి యొక్క నాణ్యతను మంగళవారం పరిశీలించారు. పెద్దపల్లి, భూపాలపల్లి రెండు జిల్లాలను కలుపుతూ ఓడేడ్ మానేరు వాగులో గత ప్రభుత్వంలో బ్రిడ్జ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మధ్యలో నిలిచిపోయాయి. బ్రిడ్జీ పైన పెట్టిన గడ్డర్లు కొన్ని గత సంవత్సరంలో కూలిపోయాయి.మళ్లీ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు రావడంతో హైదరాబాద్ కు చెందిన స్టాండటెక్ ప్రైవేట్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో మంగళవారం నాణ్యత పరీక్షలు నిర్వహించారు. పిల్లర్ల ఎత్తు, గడ్డర్ల నాణ్యతలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని కన్సల్టెన్సీ వారు తెలిపారు.

## గురుకులలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**మానకొండూర్, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం దేవంపల్లి గురుకులలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో 2025-26 సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 420పైన మార్కులు సాధించి ఉండి ఆసక్తి గల విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, సంభందిత ధృవీకరణ పత్రాలు,నాలుగు ఫోటోలను వెంట తీసుకుని ఈనెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు కళాశాలలో అడ్మిషన్ పొందగలరని ప్రిన్సిపాల్ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదేళ్ల కల నెరవేర్చిన వేళ

**- లొంకకేసారం మహిళామణుల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం - గ్రామ మహిళామణుల కలిసి జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డికి ఆత్మీయ సన్మానం**



**_రామగిరి, ఆగస్టు 05(ది క్రైమ్ న్యూస్):-** గత పది సంవత్సరాలుగా రహదారులు బాగాలేక ఎన్నో కష్టాలు పడుతున్న మాకు కల్వచర్ల గ్రామంలోని ప్రధాన రహదారినీ ఇటీవల గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు తో గతంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ లొంకకేసారం గ్రామానికి చెందిన రొడ్డ వరలక్ష్మీ ఆధ్వర్యంలో గ్రామ మహిళామణుల కలిసి జడ్పీటీసీ గంటవెంకటరమణ రెడ్డికి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. అనంతరం వరలక్మీ మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన సమస్యను పరిష్కరించి, రోడ్డు నిర్మాణ పనులను దాదాపు ఏన్నాబ్బై రోజులు ప్రతి క్షణం పర్యవేక్షిస్తూ రోడ్ నిర్మాణం పూర్తిచేయడంలో కీలక పాత్ర పోషించిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి కి, రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసిన పిడిఆర్ కన్స్ట్రక్షన్స్ వారికి గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి మోడల్ విలేజ్ గా తయారు చేయాలని కోరారు. అనంతరం మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు గ్రామ ప్రజలందరి సహకారంతోనే పూర్తయిందని , లొంక కేసారం గ్రామం కి రోడ్డు కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు. అలాగే భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్,లొంకకేసారం కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి కల్వచర్ల మాజీ అధ్యక్షులు రవీందర్ గౌడ్, రొడ్డ సంపత్ సీనియర్ నాయకులు బూడిద రాజేందర్, ఆసం రాజు, కన్నూరి శ్రీనివాస్, కన్నూరి సంపత్, యాదగిరి కుమార్,వేముల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఐక్యత విచ్ఛిన్నాన్ని మానుకోవాలి

**- గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు హితువు పలికిన సిఐటియు**



**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) కార్యాలయంలో మంగళవారం యూనియన్ రామగుండం రెండవ ఏరియా కమిటీ సమావేశం జరిగింది. సాయంత్రం జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న యూనియన్ ఏరియా కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు ఉల్లి మొగిలి పాల్గొని సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు జూలై 9న దేశవ్యాప్త సమ్మె విజయవంతంలో కలిసి వచ్చిన కార్మికులను భయభ్రాంతులను చేస్తూ, వారి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, సమ్మె హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. తల్లి లాంటి సింగరేణి పరిశ్రమను, హక్కులను పరిరక్షించుకోవడానికి చేపట్టిన సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు వారు మరో మారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే తరహా భవిష్యత్తులో కూడా, కార్మికులందరూ ఐక్యతగా ఉంటేనే సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. జేఏసీ పక్షాన అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు మద్దతు ఇచ్చి, తదానంతరం సమ్మె రోజున రెస్ట్ చేంజ్ చేయాలని యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి రెస్టును సమ్మె రోజు పెట్టించడం వల్ల, కొందరికి ఆర్థికంగా లాభం జరిగినప్పటికీ, 90 శాతం మంది కార్మికులు నష్టపోయారన్నారు. భవిష్యత్తులో కార్మికుల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వ్యవహరిస్తున్నారని వారు దుయ్యబట్టారు. కార్మిక హక్కులను, సంస్థను కాపాడుకునే విధంగా ఆలోచనలు ఉండాలే తప్పా, ఇటువంటి తప్పుడు ఆలోచనలను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు సంపత్, రాంప్రసాద్, భూమయ్య, విజయ్ కుమార్, లక్ష్మీరాజం, నరసాంబరావ్, వెంకట నరసయ్య, సారంగం, వినేష్, రాజేందర్, కిషోర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ముత్తారం.ఆగష్టు.05.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని అడవి శ్రీరాంపూర్ చౌరస్తాలో మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి జనరల్ సెక్రటరీ శీను బాబు చిత్రపటాలకు మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్మోహనరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాత్రాజుపల్లిలో రూ.3.40 కోట్లతో విద్యుత్ ఉప కేంద్రం, రూ.8 కోట్లతో తారు రోడ్డు నిర్మాణానికి శ్రీధర్ బాబు నిధులు కేటాయించినందున మంత్రి శ్రీధర్ బాబుకి, శీను బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్లు, గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, యూత్ సభ్యులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బదనాం చేయడానికే బ్యారేజ్‌లను ఎండబెడుతాండ్లు...

- కక్ష్యకట్టి చుక్క నీళ్లు ఆగకుండా గేట్లుతెరిచిపెట్టిండ్లు
- కళ్ల ముందు నీళ్లు వృధా పోతాంటే గుండె అవిసిపోతాంది
- పెద్దపల్లి జిల్లా బిడ్డలకు కాళేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన ఉండాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి, ఆగస్టు 05(ది క్రైమ్ న్యూస్):-** బీఆర్ఎస్ పార్టీని, మాజీ సీఎం కేసీఆర్‌ను బదనాం చేయడానికే బ్యారేజ్ లను బంద్‌పెట్టి ఎండబెడుతాండ్లని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం మాజీ ఎమ్మెల్యే,జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ లతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ మేడిగడ్డ బ్యారేజ్ లలో రెండు పిల్లర్లు కుంగిపోతే తాత్కాలికంగా మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సి ఉండగా కేవలం మన పార్టీని, మన నాయకుడిని సమాజంలో చులకన చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వెళు_ందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు కలిసి పని చేస్తున్నాయని, అర్ధరహితమైన ఆరోపణలతో కాలం వెల్లదీస్తూ ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. సోమవారం కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనలో అక్కడి వెళ్లిన తాము గోదావరినది నిండా నీళ్లు వృదాగా పోతుంటే గుండెలు పగిలి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని అన్ని బ్యారేజ్ ల గేట్లు ఎత్తి వేశారని, కనీసం వర్షాలకు వచ్చే నీళ్లుకూడా ఆగకుండా గేట్లు ఎత్తి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్, ముంబై నుంచి వచ్చిన ఇంజనీర్లు సైతం అన్నారం బ్యారేజ్ లను పరిశీలించి ఇక్కడ ఏమీ కాలేదని నిర్ధారించినా ప్రభుత్వం మాత్రం నీళ్లు ఆపడం లేదని, అన్నారం ప్రజలు కూడా ఇదంతా చెప్తున్నారని, సామాన్యులకు తెలిసిన విషయం కూడా పాలకులకు తెలియకపోవడం విడ్డూరమని అన్నారు. పెద్దపల్లి జిల్లా బిడ్డలు కాళేశ్వరం ప్రాజక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలని, అవసరమైతే బ్యారేజ్ లను సందర్శించి రావాలన్నారు. కక్ష్యకట్టి సమాజాన్ని ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రకృతి శిక్షిస్తుందని, ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఖతమైనట్లేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.





# తనువు చాలించినా.. చూపు మాత్రం సజీవం..!

- అనారోగ్యంతో మృతి
- నేత్రదానం చేసిన కుటుంబం
- మృతుడు సింగరేణి ఓసీపీ-టు లో ఇంజనీర్ మల్లికార్జున్ నాన్న
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు
- సంతాపం తెలిపిన సింగరేణి అధికారుల సంఘం

రామగిరి, ఆగస్టు 05(ది క్రైమ్ న్యూస్):- గుండెపోటుతో వృద్ధుడు మృతి చెందాడు. కానీ.. ఆయన కళ్ళు మాత్రం సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి మృతుని నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. పలువురికి స్ఫూర్తినిచ్చిన ఈ సంఘటన వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో నివసించే ఎల్పుల సాయిలు 65 గుండెపోటుతో అకాల మరణంతో కుటుంబ సభ్యులు రోదించారు. సాయిలు నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి కంటి చూపు వస్తుందని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ సభ్యులు యోగేష్ ప్రకాష్ అవగాహన కల్పించారు. మృతుని నేత్రాలను దానం చేయడానికి భార్య ఓదెమ్మ కుమారులు కుమారస్వామి మల్లికార్జున్ అంగీకారం తెలిపారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని కార్నియాలను సేకరించి, హైదరాబాదుకు తరలించారు. ఈ సందర్భంగా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి సాయిలు నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను లయన్స్ క్లబ్ వెంకట రమణారెడ్డి సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అభినందించి, మృతుని కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ... నేత్రదానం గొప్ప పుణ్యకార్యమని, ప్రతి ఒక్కరు నేత్రదాత సాయిలు కుటుంబాన్ని ఆదర్శంగా తీసుకొని నేత్రదానాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సాయిలు కుటుంబం అందరికీ స్ఫూర్తి నిచ్చిందని కొనియాడారు. నివాళులర్పించిన సింగరేణి అధికారుల సంఘం.. అప్తున్ని కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి నేత్రదానకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను ఆర్.జి - త్రీ జీఎం సుధాకర్, ఓసి-టు ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ, మేనేజర్ రామారావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్రశేఖర్, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి ముఖ్య సలహాదారులు నూక రమేష్, , కార్యదర్శి భీష్మాచారి,



అధ్యక్షులు తదితరులు అభినందించారు. సాయిలు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

# నేత్రదానం మహాదానం- గొప్ప పుణ్యకార్యం

- నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు
- జాపతి రాజయ్య కుటుంబసభ్యులకు ప్రశంస పత్రం, జ్ఞాపిక అందజేత
- లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్

**రామగిరి, ఆగస్టు 05(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండలం కల్వచర్ల గ్రామవాసి జాపతి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను దానం చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదశాయ ఫౌండేషన్ సహకారంతో సేకరించి హైదరాబాద్ లోని ఎల్.వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కి పంపడం జరిగింది. దానికి సంబంధించిన ప్రశంసా పత్రం, జ్ఞాపికను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ రేకులపల్లి శశాంక్ మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి, వాటిని కాల్చివేయడం లేదా చనిపోయిన తర్వాత వాటిని పాతిపెట్టడం ద్వారా మనం దానిని వృధా చేయకూడదు. లక్షలాది మంది భారతీయులు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు. నేత్రదానం ద్వారా మాత్రమే నయం చేయవచ్చు. కంటిలోని దెబ్బతిన్న కార్నియాను ఆరోగ్యకరమైన కార్నియాతో భర్తీ చేయడం ద్వారా కార్నియల్ అంధత్వాన్ని తగ్గించవచ్చు. ఇది నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయం అని అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్నా జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్,శేఖర్ కూతురు రమ, కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,మేకల మారుతి యాదవ్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మార్వో కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మంథని,ఆగస్ట్ 6, (ది క్రైమ్ న్యూస్)ఆగస్ట్ 6,** పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ముత్యాల వాసంతితో సమీక్ష సమావేశం నిర్వహించారు. భూ భరతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన 393 దరఖాస్తుల పరిష్కార స్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తులను మళ్లీ రీ వెరిఫికేషన్ చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని, కొత్త రేషన్ కార్డు దరఖాస్తులను పరిశీలించి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సతీష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్లు కిరణ్, రంజిత్, ధరణి ఆపరేటర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని..

**- జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 05 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని సింగరాయిపల్లి, తూముకుంట పర్యటించి ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని ఆమె పరిశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆహార పదార్థలు సమయానిక పెడుతున్నారా, రుచికంగా ఉన్నాయా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, పాఠశాలకు ఎంద మంది విద్యార్థులు రోజువారిగా హాజరు అవుతున్నారు, మెను ప్రకారం ఆహార పదార్థలు అందిస్తున్నార, వంట గదులు నిరంతరంగా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. తరగతి రూములను కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచింరు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..

◆ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని.. ◆ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి







**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 05 (ది క్రైమ్ న్యూస్):** విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారు లకు సూచించారు. కుషాయిగూడ లో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ కుత్బుల్లాపూర్ వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహం లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు స్టోర్ రూమ్ ను వంటగదిని ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. ఏ ఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. హై స్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ కాప్రా ఎమ్మార్వో సుచరిత ప్రిన్సిపల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను ప్రజలు గమనించాలి

◆ అన్నదాతలను ఆరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి ◆ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ◆ కాళ్వేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించిన మాజీ మంత్రి హరీశ్‌రావు ◆ పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన బిఆర్ఎస్ నాయకులు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనించాలని ప్రాజెక్టులలో నీళ్లు ఉన్న సాగునీరు ఇవ్వకుండా అన్నదాతలను ఆరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ లు అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై వాస్తవ విషయాలను మాజీ మంత్రి హరీశ్‌రావు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించగా, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, పార్టీ ముఖ్య నాయకులు కౌశిక హరి, గంట రాములు, రఘువీర్‌సింగ్, ఉప్పు రాజ్‌కుమార్, గోపు అయిలయ్య యాదవ్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు హాజరై ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అనంతరం బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేసే కుట్రలను ప్రజల గుర్తించి, రాబోయేఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌పై కక్షతోనే పంటలకు నీళ్లు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ఏమైనా కక్షలు ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలనే కానీ, అమాయక రైతులకు అన్యాయం చేయొద్దని హితవు పలికారు. ఓవైపు వర్షాలు పడక.. ప్రాజెక్టు నీళ్లు విడుదల చేయక.. ఎరువుల కొరత.. వేసిన పంటలు ఎండిపోయి రాష్ట్రంలో ఎవుసం ప్రశ్నార్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరిలో నీళ్లు వృధాగా పోతున్నా కూడా పంటలకు సాగు నీరు ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాలం చెల్లిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నుంచి వెంటనే నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె అవిసిపోతున్నది - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని బదనాం చేసేందుకు బరాజ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధ్వజమెత్తారు. కేసీఆర్‌పై కక్ష్యతో చుక్క నీళ్లు ఆకుండా గేట్లు తెరిచి పెట్టారని, కళ్ల ముందే నీళ్లు వృధాగా పోతుంటే గుండె ఆవిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపల్లి జిల్లా ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు. ఎనకట చెరువు మత్తడి తెగితే ఇసుక బస్తాలు వేసి నీళ్లు ఆపుకునేటోళ్లం కానీ, నేడు మేడిగడ్డ బరాజ్‌లో రెండు ఫిల్లర్లు కుంగిపోతే తాత్కాలిక మరమ్మత్తులు చేసి నీళ్లు ఆపాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. కేవలం బీఆర్ఎస్ పార్టీని చులకన చేయాలనే దురేద్దంతో ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇవ్వకుండా రైతులను గోసపెట్టుకుంటున్నదని ఆరోపించారు. కన్నెపల్లి పంపుహౌజ్ సందర్శనకు వెళ్లినప్పుడు అక్కడ గోదావరి నుంచి నీళ్లు వృధాపోవడం చూసిన బీఆర్ఎస్ శ్రేణులు భావోద్వేగానికి గురయ్యారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ ఒక్కటై రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమలంలో కలహాలు - ఆగని ఆధిపత్య పోరు

- గుజ్జుల వర్సెస్ దుగ్యాల వర్గీయుల తోపులాట - రాష్ట్ర అధ్యక్షుని ముందే ఇరువర్గాల ఘర్షణ
- జిల్లా అధ్యక్షునికి వ్యతిరేకంగా నినాదాలు - అయోమయానికి గురైన బిజెపి రాష్ట్ర నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కమలం పార్టీలో కలహాలు తారాస్థాయికి చేరాయి సాక్షాత్తు రాష్ట్ర అధ్యక్షుని ముందే ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్లో బిజెపి కార్యకర్తల సమ్మేళన సభకు విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రారావు పర్యటనలో గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్సెస్ దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గీయులు ఘర్షణకు దిగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి గొడవను సద్దుమణిగేలా చేసిన సభ ప్రారంభంలో మళ్లీ ఇరువు వర్గాలు ప్రోటోకాల్ రాగడను రాజేసి రాష్ట్ర అధ్యక్షుని ముందే జిల్లా అధ్యక్షుడి కి వ్యతిరేకంగా ఓ వర్గం వారు నినాదాలు చేశారు. ఇంట గెలిచి రచ్చ గెలవాలనే సామెతను మరిచిన బిజెపి శ్రేణులు సొంత పార్టీ నేతలపైనే విమర్శలు చేయడం, ఓ వర్గం నేతలను కించపరచడం, సభలోనే వ్యతిరేక నినాదాలు చేయడం రాష్ట్ర నాయకత్వానికి అసహనం కలిగించిన చేసేదేమీ లేక చూస్తూ ఉండిపోయారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపడానికి రాష్ట్ర నాయకత్వం సన్నాహాలు సమావేశాలు ఏర్పాటు చేస్తుంటే పెద్దపల్లి జిల్లాలో మాత్రం వర్గాలుగా విడిపోయి రాష్ట్ర నాయకత్వాన్ని నిరుత్సాహ పరుస్తున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా చెప్పుకునే బిజెపి పార్టీలో వర్గాలుగా విడిపోయి అంతర్గత కలహాలతో ప్రతిపక్ష పార్టీల ముందు చులకన అయ్యేటట్లు ప్రవర్తిస్తున్నారు. కలిసి ఉంటే కలదు సుఖం అన్నట్లుగా జిల్లాలో బిజెపి శ్రేణులు ఆధిపత్య పోరును విడిచి, వర్గాలను వదిలేసి అంతా ఒక్కటిగా కలుపుకొని ప్రజలతో మమేకమైతే స్థానిక ఎన్నికలలో మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉందని, రాష్ట్రంలో బిజెపికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఇప్పటికైనా గుజ్జుల రామకృష్ణారెడ్డి / దుగ్యాల ప్రదీప్ కుమార్ వర్గీయులు కలహాలను వదిలి ఒక్కటిగా ముందుకు వెళితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చునని సీనియర్లు అభిప్రాయపడుతున్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు గుర్తించగా రెవిన్యూ శాఖ వారు సీజ్ చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు సంజయ్ గాంధీ నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ ల ఇసుక డంపులను గుర్తించడం జరిగింది. సంజయ్ గాంధీ నగర్ లో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రామగుండం తహసీల్దార్ కి సమాచారం అందించగా వారు ఆర్ ఐ ని పంపగా వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సిజ్ చేసిన తదుపరి విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయం ను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రామగుండంలో స్థానిక ఎమ్మెల్యే , కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డంపులు గా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది ఇది చట్టరీత్యా నేరం . అక్రమంగా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలువచేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం: తిప్పర్తి నిఖేష్



**గన్నేరువరం, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలకేంద్రంలో బిజెపి మండలాధ్యక్షులడు తిప్పర్తి నీకేష్ ఆధ్వర్యంలో మంగళవారం "ఇంటింటికి బిజెపి-మహాసంపర్క్ అభియాన్"కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి కరపత్రాలను పంచుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నరేంద్రమోడీ సంక్షేమ పథకాల ద్వారా గ్రామాల అభివృద్ధి జరిగి ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని మండలాద్యక్షుడు తిప్పర్తి నికేష్ అన్నారు.నాయకులు పుల్లెల రాము,మునిగంటీ సతయ్య, అటికం రామచంద్రం, కూర రాజశేఖర్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాత్రికేయుడు గణేష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు



**మానకొండూర్, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు మోదుంపల్లి గణేష్ తండ్రి లక్ష్మణ్ రావు(బొంబాయి లక్ష్మణ్ రావు) (85) అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, ఆరెపల్లి మోహన్ మంగళవారం వేరు వేరుగా గణేష్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నెల్లి మురళి తదితరులు రసమయి వెంట పరామర్శలో పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చివేత

- తొర్రూరు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేష్ నాయక్



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో వరంగల్ టు ఖమ్మం కు వెళ్లే జాతీయ రహదారిపై స్థానిక దుబ్బా తండా ప్రాంతంలో రోడ్డుపై గత వారం క్రితం కురిసిన భారీ వర్షానికి ఏర్పడిన గుంతను పూడ్చిన మాజీ సర్పంచ్ డాక్టర్ రాజేష్ నాయక్. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి వరంగల్ నుండి ఖమ్మం కు వెళ్లే జాతీయ రహదారిపై ఏర్పడిన గుంత వల్ల అటుగా వెళ్లే ద్విచక్ర వాహనదారులకు,ఇతరత్రా వాహనదారులకు గుంత వల్ల ఇబ్బందులు కలగడం జరిగిందని కొన్ని సందర్భాలలో వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురిఅయ్యారని తెలుపుతూ స్థానికుల సహాయంతో రోడ్డుపై ఏర్పడిన గుంతను రాళ్లు, కంకరతో పూడ్చి వేశామని సామాజిక బాధ్యతలలో భాగంగా తన వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు.

# రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు తప్పని సరిగా అందిస్తాం..

## • రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు





**శామీర్ పేట కలెక్టరేట్, ఆగస్టు 05 (ది క్రైమ్ న్యూస్)**: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు తప్పని సరిగా అందిస్తాం రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు..రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవరాలల శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్ది ళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం , మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శు భాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డుల పై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులుగత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సహపడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నరు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్దం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్దిదారులకు అందిస్తున్నట్లు తెలుపుతూ, రేషన్ కార్డు దారులు లబ్దిపొందుతున్నట్లు తెలిపారు. పంపిణ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్ల తావులేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు.అర్హులైన 3 లక్షల 75 వేల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. అలాగే మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడి కైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలననే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీ తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిపించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు.రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎ క్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి అప్లై చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చేందాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్దిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలు కు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్దిచేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేటతం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్దిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డ, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు, తదితరలు పాల్గొన్నారు.






# సన్న బియ్యం గొప్పలు... రైతుకు తప్పని తిప్పలు

- ఆశపడి పదివేలు మునిగినం అంటున్న అన్నదాతలు. • ఇంకా రాని సన్నధాన్యం బోనస్ పైసలు.
- బియ్యం పంపిణీలో దేశానికే ఆదర్శం అంటూ కోతలు. • పండించిన రైతుకు ఇంకెన్నాళ్లు ఈ ఎదురుచూపులు.
- యాసంగి సీజన్లో సన్నధాన్యం పండించి బోనస్ కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలపై ది క్రైమ్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం....

**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** వినేవాడు ఉన్నంతసేపు చెప్పేవాడికి లోకువే అన్న లోకోక్తి నిజంగా నిజమే. ఆశకు పర్యాయ పదాల్లో అన్నదాత అనే పదాన్ని కూడా చేరిస్తే బాగుండు. అనుభవం ఉన్న పెద్దలు వ్యవసాయాన్ని వైకుంఠపాళితో పోలుస్తారు. ఒక్క నిచ్చెన దొరికిందని సంబరపడేలోపు రెండు పాములు మింగడానికి సిద్ధంగా ఉంటాయి. అచ్చం అలాగే రాజకీయ వైకుంఠపాలిలో నాయకుల మాటలకు బోనస్ అనే నిచ్చెన దొరుకుతుందని బోనస్ కోసంఆశపడ్డ సన్నధాన్యం రైతులకు అడుగడుగునా వాయిదాలు అనే పాములు ఎదురై పాతాళానికి తొక్కుతున్నాయి. వైకుంఠపాళి ఆటలో 10 నిచ్చెనలు ఉంటే 13 పాములు ఉంటాయట. ఎందుకో ఈ అంకెల లెక్క నేడు 500 బోనస్ కోసం ఎదురుచూస్తున్న రైతాంగానికి సరిగ్గా సరిపోతున్నాయి. 13 ను 10 తో గుణిస్తే వచ్చే 130 రోజులు మొన్నటి యాసంగి పంట కాలానికి సరిపోతున్నది. మరో విధంగా ఆలోచిస్తే నేటికీ ఇంచుమించుగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు సెంటర్ల ద్వారా వడ్లు



ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో సన్న ధాన్యపు రాసులు... ఫైల్ ఫోటో

అమ్ముకొని 130 రోజుల కాలం గడిచిపోయింది. చివరికి రైతన్నలకు గుండుసున్నే మిగిలింది. సన్నధాన్యం పండించిన రైతులను కదిలిస్తే ఎన్నో విషయాలను అవలీలగా చెప్పేస్తున్నారు. బోనస్ కోసం ఆశపడి సన్నవడ్లు సాగు చేస్తే... చచ్చి చెడి ఎకరానికి 25 కింటాళ్లు మాత్రమే దిగుబడి వచ్చిందని... దొడ్డు రకం వేసుకుంటే అవలీలగా 30 క్వింటాళ్లు దాటేవని... క్వింటాలకు 500 చొప్పున 25 క్వింటాలకు బోనస్ ద్వారా వచ్చే 12,500 కు ఆశపడితే మాకు ఇప్పటికీ దొడ్డు రకం ధాన్యానికి ఇచ్చే మద్దతు ధరనే చెల్లించారని ఇప్పటివరకు కూడా బోనస్ రాకపోవడంతో ప్రభుత్వం మమ్మల్ని ఎకరానికి 10000 చొప్పున ముంచి నట్టు అయింది అంటున్నారు. కానీ నాయకుల మాటలు మాత్రం అందుకు పూర్తి భిన్నంగా వినబడుతున్నాయి. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సనధాన్యానికి బోనస్ డబ్బులు 38 కోట్లు అయినట్టు, కేవలం పెద్దపల్లి నియోజకవర్గానికే 31 కోట్లను రైతుల ఖాతాలో జమ చేసినట్టు చెప్పడంతో ఆ డబ్బులు ఏమయ్యాయి అంటూ ప్రశ్నిస్తున్నారు. బోనస్ డబ్బులతో రైతుల జీవితాలు మారిపోయినట్టు... దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత మాదేనంటూ గొప్పలు చెప్తున్న నాయకులు పండించిన రైతును ఇలా దగా చేయడం ఏమిటి అని ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నారు. రేపు వచ్చే... మాకు వచ్చే.. ఇదిగో ఇస్తున్నాం... అదిగో తెస్తున్నాం అంటూ ఇన్నాళ్లు వాయిదాల మీద వాయిదాలు వేసి కాలయాపన చేసిన నాయకులు మరో వాయిదాను ఎప్పుడు ప్రకటిస్తారు అంటూ రైతు లోకం మరోసారి ఆశతో ఎదురుచూస్తున్నది.

## ఉరేసుకుని వివాహిత బలవన్మరణం.....!



**శంకరపట్నం, ఆగస్టు 5,(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఓ వివాహిత ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... మండలంలోని తాడికల్‌కు చెందిన గొట్టె శ్రావ్య రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలకేంద్రానికి చెందిన అమ్మిగల్ల ధర్మతేజ ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు.గత కొంత కాలంగా ధర్మతేజ శ్రావ్యను తరచూ శారీరకంగా, మానసికంగా వేదిస్తుండడంతో శ్రావ్య తాడికల్‌లోని పుట్టింటి వద్దనే ఉంటుంది. కాగా సోమవారం భర్తతో చరవాణిలో మాట్లాడిన శ్రావ్య తీవ్ర మానసిక ఒత్తిడికి గురై మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో ఉరేసుకుని మృతి చెందింది.విషయం విన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఒక బాబు ఉండగా సోదరుడు గొట్టె శివ కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపారు.

## మీకెప్పుడైనా తీవ్ర భయం, ఆందోళనగా అనిపిస్తే.. వెంటనే ఇలా చేయండి! 2 నిమిషాల్లో నార్మల్ అవుతారు

మనిషి శారీరకంగా ఎంత ఆరోగ్యంగా ఉన్నా, మానసికంగా ప్రశాంతత లేకపోతే జీవన గందరగోళంగా ఉంటుంది. సరైన సమయంలో చికిత్స తీసుకోకుంటే దీర్ఘకాలిక రుగ్మతలకు దారి తీస్తుంది. తద్వారా విపరీత ఆలోచనలతో ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. మితిమీరిన ఆందోళన, పని ఒత్తిడి, కుటుంబ సమస్యల గురించి అతిగా ఆలోచించడం మిమ్మల్ని మానసికంగా, శారీరకంగా అనారోగ్యానికి గురి చేస్తుంది. ఇది ఆందోళన వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది. ఇది ఒక రకమైన మానసిక రుగ్మత. ఇది నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. కండరాల ఒత్తిడిని పెంచుతుంది. జీర్ణ సమస్యలు, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం, తీవ్ర భయాందోళనలకు గురవుతుంటారు. దేశంలో దాదాపు 88% మంది ప్రజలు ఏదో ఒక రకమైన ఆందోళనతో బాధపడుతున్నారని ఒక అధ్యయనం వెల్లడించింది. అంటే ప్రతి 100 మందిలో 88 మంది ఈ మానసిక రుగ్మతకు గురవుతున్నారన్నమాట. కాబట్టి మీ చుట్టుపక్కల ఎవరైనా పానిక్ అటాక్‌తో బాధపడుతున్నట్లయితే, ఇలా చేయండని మానసిక వైద్యులు సలహా ఇస్తున్నారు. మీరూ పానిక్ అటాక్‌తో బాధపడుతుంటే ఎలా సహాయం చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. నీళ్లు తాగడం వల్ల వారిలో కొంత భయం, ఆందోళన తగ్గుతాయి. చల్లటి నీరు తాగడం వల్ల పారాసింపథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. ఇది వ్యక్తిని శాంతింపజేయడానికి సహాయపడుతుంది. తీవ్ర భయాందోళనకు గురైతే వెంటనే చేతులు, కాళ్ళను చల్లటి నీటితో కడగాలి. అలాగే టవల్‌ను తడిపి మీ ముఖం లేదా మెడపై ఉంచుకోవాలి. ఇది భయం నుండి కొంచెం శాంతపరచడానికి సహాయపడుతుంది. మీ చుట్టుపక్కల లేదా ఇంట్లో ఎవరైనా భయాందోళనకు గురవుతున్నట్లు అనిపిస్తే.. మీరు వారి ప్రవర్తనను చూస్తే దూరంగా ఉండకండి.బదులుగాఆవ్యక్తిని సౌకర్యవంతమైన కుర్చీ లేదా సోఫాలో కూర్చోబెట్టి.. కాసేపు మీరు వారితో గడపడానికి ప్రయత్నించాలి.

## సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటున్నారా? నష్టాలు ఏంటో తెలుసుకోండి!

సాధారణంగా చాలా మంది సాక్స్ లేకుండా షూస్ వేసుకుంటారు. ఇటీవలి కాలంలో కూడా యువతలో ఇలాంటి ఫ్యాషన్ ఎక్కువగా ఉంది. సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాల్లో దుర్వాసన రావడమే కాకుండా ఆరోగ్యం కూడా పాడవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో చెమట ఎక్కువగా ఉండే భాగాలలో పాదాలు ఒకటి. అలాగే రోజంతా షూస్ వేసుకోవడం వల్ల చెమట ఎక్కువగా పడుతుంది. అందుకే దీనిని వదిలించుకోవడానికి, వాసనను నివారించడానికి, పాదాలను పొడిగా ఉంచడానికి సాక్స్ ఉత్తమం. వీటన్నింటితో పాటు, ఇది తరచుగా పాదాలకు చెమట పట్టడాన్ని నివారిస్తుంది. అందుకే సాక్స్ లేకుండా బూట్లు ధరించడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి? సాక్స్ మన పాదాలను ఎలా ఆరోగ్యంగా ఉంచుతుంది? దానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలుసుకుందాం. వేసవికి మాత్రమే కాకుండా శీతాకాలానికి కూడా మంచిది: సాక్స్ ధరించడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది అనేక రకాల బ్యాక్టీరియా నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. అలాగే వీటిని ధరించడం వల్ల ఎలాంటి ఫంగల్ లేదా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు దరిచేరవు. సాక్స్ వేసవిలో చెమట పట్టకుండా నిరోధించడమే కాకుండా శీతాకాలానికి కూడా మేలు చేస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో సాక్స్ వేసుకోవడం వల్ల జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ఇవి మీ పాదాలను వెచ్చగా ఉంచుతాయి. అలర్జీ సమస్య: సాక్స్ ధరించకుండా షూస్ వేసుకునే వారికి అలర్జీ సమస్య రావచ్చు. కొంతమందికి చాలా సున్నితమైన చర్మం ఉంటుంది. అందుకే అబ్బాయిలు, సాక్స్ లేకుండా బూట్లు ధరించవద్దు. లేకపోతే చాలా మందికి పాదాలకు చెమట పట్టడం, వారి పాదాలకు అనేక రకాల సమస్యలు వస్తాయి. చెమట బూట్ల లోపల తేమను మరింత పెంచుతుంది. ఇది వివిధ రకాల బ్యాక్టీరియా లేదా ఫంగల్ ఇన్ఫెక్షన్లకు దారి తీస్తుంది. కొందరికి సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వల్ల పాదాలకు పొక్కులు వస్తాయి. ఇలాంటి సమస్య రాకుండా ఉండాలంటే బూట్లు వేసుకునే వారు సాక్స్ ధరించాలని నిపుణులు చెబుతున్నారు.

## పెసర పిండితో ఇలా చేస్తే ముఖంపై జిడ్డు, మృతకణాలు మాయం..! అదిరి పోయే అందం మీ సొంతం..



మన వంటింట్లో లభించే సహజ సిద్ధమైన పదార్థాలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడమే, చర్మం ఎంతో ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. ఇందులో పెసలు మన చర్మ సౌందర్యాన్ని పెంచడంలో చక్కగా పని చేస్తుందని చెబుతున్నారు. చర్మానికి ఇది చేసే మేలు అంతా ఇంతా కాదు. చర్మాన్ని మృదువుగా చేయడంలోనూ, చర్మానికి మెరుపును ఇవ్వడంలోనూ, చక్కటి రంగు తేలేలా చేయడం లోనూ పెసర్లు చక్కగా పని చేస్తాయి. ఇందుకోసం కొద్దిగా పెసరపప్పు తీసుకుని బాగా ఎండబెట్టి పొడిలా చేసుకుని నిలువ చేసుకోవాలి. దీనిని ఫేస్ ప్యాక్ లాగా వేసుకోవాలి అనుకున్నప్పుడల్లా ఆ పెసరపిండిని వినియోగించుకోవచ్చు. రెండు టీ స్పూన్ల పెసరపప్పు పొడిని తీసుకొని అందులో కాస్త పసుపు వేసుకోవాలి. అందులో కావాల్సినంతా మోతాదులో పచ్చిపాలను కలుపుకుంటూ మెత్తటి పేస్ట్ లా తయారు చేసుకోవాలి. ఇపుడు ఆ మిశ్రమాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి అప్లై చేసుకోవాలి. ఆ తర్వాత పదిహేను ఇరవై నిమిషాలకు ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి... ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వలన చక్కటి ఫలితాలను పొందగలరు. మూడు టీ స్పూన్ల పెసరపిండి, ఒక టీ స్పూను బియ్యప్పిండి, కొద్దిగా పసుపు వేసి దానికి రోజ్ వాటర్ కలిపి మెత్తని పేస్ట్ లా చేసుకోవాలి. తర్వాత ఆ పేస్ట్ ను ముఖానికి అప్లై చేసుకుంటూ బాగా మసాజ్ చేయాలి. ఇలా చేయడం వలన చర్మ రంధ్రాలోని మురికి, బ్యాక్టీరియా పోయి చర్మం కాంతి వంతంగా కనిపిస్తుంది. చర్మం బరకగా కనిపిస్తుంటే ఇబ్బందిగా ఉంటుంది. అలాంటప్పుడు కప్పు పెసర పిండిలో చెంచా నిమ్మరసం, చెంచా ఆలివ్ నూనె కలిపి ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగులా రుద్దుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది.

# విశ్వజి



## పవర్ హౌస్ ఎనర్జీ కోసం వీటిని తప్పకుండా తినండి!

భారతీయ వంటకాల్లో రొయ్యలకు ప్రత్యేక స్థానం ఉంది. వాటి రుచి, పోషక విలువలతో ఎంతోమందికి రొయ్యలు అంటే బాగా ఇష్టం ఉంటుంది. రొయ్యలు రోగనిరోధక శక్తిని పెంచే కీలకమైన పోషకాలతో నిండి ఉంటాయి. రొయ్యల్లో అధిక స్థాయిలో ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అందుకే, ఆరోగ్యంపై శ్రద్ధ ఉన్నవారికి ఇవి ఆహారంలో మంచి ఎంపిక. ప్రోటీన్ పుష్కలంగా మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన శరీరానికి కావలసినంత ప్రోటీన్ ఉండాలి. శరీర కణజాల నిర్మాణానికి, వాటి మరమ్మతులకు ప్రోటీన్ చాలా అవసరం. రొయ్యల్లో పుష్కలంగా ప్రోటీన్ లభిస్తుంది. ఇది కండరాలను బలోపేతం చేయడానికి, శరీర పనితీరును మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. మీ రోజువారీ ప్రోటీన్ అవసరాలను తీర్చడానికి రొయ్యలు చాలా బాగా పనిచేస్తాయి. విటమిన్లు మరియు ఖనిజాలు విటమిన్ 12, విటమిన్ ఈ, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్, రొయ్యల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి నాడీ వ్యవస్థ సరిగ్గా పనిచేయడానికి, డీఎన్ఏ ఉత్పత్తికి తోడ్పడతాయి. శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడే యాంటీఆక్సిడెంట్ విటమిన్ %జు% కూడా వీటిలో ఉంటుంది. అలాగే జింక్, సెలీనియం వంటి ఖనిజాలు రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. తక్కువ కేలరీలు బరువు తగ్గాలనుకునే వారికి లేదా తక్కువ కేలరీల ఆహారం తీసుకునే వారికి రొయ్యలు మంచి ఆహారంగా చెప్పొచ్చు. ఇవి అధిక కేలరీలను జోడించకుండానే శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. పోషకాల లోపం లేకుండా బరువును అదుపులో ఉంచుకోవడానికి రొయ్యలు ఎంతగానో ఉపయోగపడతాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు గుండె ఆరోగ్యానికి మేలు చేసే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు రొయ్యల్లో ఉంటాయి. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరంలో మంటను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఆహారంలో రొయ్యలను చేర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. రొయ్యలను అనేక రకాల వంటకాల్లో ఉపయోగించవచ్చు. కూరల నుండి సలాడ్‌ల వరకు వీటిని ఎన్నో రకాలుగా చేయవచ్చు. వీటితో కిడ్నీలు క్లీన్‌గా, ఆరోగ్యంగా సులభంగా చేసుకోగలిగిన ఆహారాలలో రొయ్యలు ఒకటి అవి త్వరగా ఉడికిపోతాయి కాబట్టి, బిజీగా ఉండే వ్యక్తులకు పోషకమైన ఆహారాన్ని తక్కువ సమయంలో తయారు చేసుకోవడానికి వీలవుతుంది. భారతీయ వంటకాలలో రొయ్యలను చేర్చడం, వాటి పోషకాలతో మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కనుక ఆహారంలో అప్పుడప్పుడు తప్పనిసరిగా రొయ్యలను చేర్చుకోవాలి.

# పొద్దునే ప్రొటీన్ ఫుడ్



పొద్దుననిద్ర లేచిన వేళా విశేషమే రోజంతటినీ నిర్ణయిస్తుంది. పొద్దునే మన టిఫిన్లలో ఇడ్లీ, పోహా, ఉప్మా, ఆలూ పరాఠా లాంటివి ప్రధానంగా ఉంటాయి. ఇవన్నీ కార్బొహైడ్రేట్లతో నిండి ఉంటాయి. కానీ ఆరోగ్యానికి అత్యవసర పోషకమైన ప్రొటీన్ ఉండదు. అయితే, ఉపాహారం నుంచే 20 గ్రాముల ప్రొటీన్ అందేలా చూసుకుంటే మంచిది. అలాగని ప్రొటీన్ పౌడర్ల మీద ఆధారపడకూడదు. ఆహారంలో కొన్ని చిన్న మార్పులు చేసుకుంటే సరిపోతుంది. పొద్దునే ఆరగించడానికి ప్రొటీన్లతో సమృద్ధమైన టిఫిన్లు కొన్నిటి గురించి తెలుసుకుందాం. శరీర విధులు సాఫీగా సాగాలంటే ప్రొటీన్లు సమృద్ధిగా ఉన్న ఆహారం తీసుకోవాలి. శరీర కణజాలం, కండరాలు, ఎముకలు, చర్మం, వెంట్రుకలు, గోళ్ల నిర్మాణంలో ప్రొటీన్లు కీలకంగా నిలుస్తాయి. ఎంజైముల విడుదలలో ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాదు ప్రొటీన్లు మన రోగ నిరోధక వ్యవస్థలో అంతర్భాగం. ప్రొటీన్లు తీసుకుంటూ తగినంత వ్యాయామం చేస్తే ఆరోగ్యకరమైన జీవితం సొంతమవుతుంది. ప్రొటీన్లు శరీరానికి మాత్రమే కాదు మెదడు పనితీరుకు కూడా అండగా నిలుస్తాయి.

పల్లీలు కూరగాయలతో క్వినోవా ఉప్మా
ఓ కప్పు క్వినోవాలో 8 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. దీనికి కూరగాయలు, కరివేపాకు, ఓ టేబుల్ స్పూన్ వేయించిన పల్లీలు, పచ్చి బఠాణీలు కలపాలి. ఉడికించిన శనగలతో సలాడ్ తీసుకుంటే మొత్తం 22 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి. ఒక్క క్వినోవా ఉప్మా, కూరగాయలు, పల్లీల నుంచే 17 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. శనగపిండి టోస్ట్, టోఫు బుర్జి.. రెండు బ్రెడ్ పకోడీలు (శనగపిండితో చేసినవి) తీసుకోవాలి. దీనికి 75 గ్రాముల టోఫు బుర్జీ జతచేయాలి. టమాటాలు, పసుపు, జీలకర్ర కలపాలి. దీని ద్వారా 23 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రాజ్మా పరాఠా, కప్పు పెరుగు.. మామూలుగా రాజ్మా లంచ్‌కే అనుకుంటారు. కానీ ఓ కప్పు రాజ్మాను ఉడికించి ముద్దగా చేసుకోవాలి. దాన్ని పరాఠా స్టఫ్‌గా వాడుకోవాలి. ఇలా చేస్తే 15 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని పుదీనా, సైంధవ లవణం కలిపిన హంగ్ కర్డ్ (నీళ్లు తీసేసిన పెరుగు)లో అద్దుకుని తినేయాలి. సత్తు పరాఠా, ఉడికించిన గుడ్డు, బటర్ మిల్క్.. సత్తు అంటే వేసవి పానీయం మాత్రమే కాదు. 100 గ్రాముల సత్తులో 20 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. కాబట్టి, కొద్దిగా నెయ్యి వేసి సత్తు పరాఠా చేసుకోవాలి. తినే వాళ్లయితే దీంతోపాటు ఓ ఉడికించిన గుడ్డు తినాలి. గ్లాసెడు బటర్ మిల్క్ తాగాలి. రెండు మోస్తరు సత్తు పరాఠాల నుంచి 14 గ్రాములు, ఉడికించిన గుడ్డు నుంచి 6 గ్రాములు, బటర్‌మిల్క్ నుంచి 2 గ్రాములు.. మొత్తంగా 22 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి.

మూంగ్‌దాల్ చిల్లా పనీర్ ఫిల్లింగ్
ఒక్కో చిల్లా (దోశ లాంటిది)లో 5 6 గ్రాముల ప్రొటీన్లు ఉంటాయి. వీటిలో నింపే 50 గ్రాముల తురిమిన పనీర్ నుంచి 9 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. రెండు చిల్లాలను ఓ కప్పు పెరుగుతో లాగించేయాలి. పెరుగుతో లభించే 5 గ్రాములతో కలుపుకొని మొత్తం 26 గ్రాముల ప్రొటీన్లు లభిస్తాయి. మొలక పెసర్లు ఓట్స్ చీలా ఇది కూడా దోశలా చేసుకునేదే. అరకప్పు ఓట్స్‌లో 5 గ్రాముల ప్రొటీన్ దొరుకుతుంది. దీన్ని ఓ కప్పు పెసర మొలకలతో కలిపితే మరో 14 గ్రాములు లభిస్తాయి. దీనికి కాస్త శనగపిండిని జోడిస్తే మరో 2 గ్రాములు మొత్తంగా 21 గ్రాముల ప్రొటీన్లు దొరుకుతాయి.

## చియా సీడ్స్ తీసుకున్న ఆ తరువాత ఆ పని చేయకపోతే కష్టం



ప్రస్తుతం చియా సీడ్స్ చాలామంది ఆహారంలో ఒక భాగంగా మారాయి. పోషకాల విషయంలో వీటిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. చాలా సులభంగా ఎలాంటి ఆహారంలోనైనా కలుపుకోవచ్చు. గ్రానోలా, స్మూతీస్, పుడ్డింగ్, సలాడ్ డ్రెస్సింగ్, మఫిన్స్, చియా వాటర్ వంటి వాటిలో కూడా వీటిని ఉపయోగించవచ్చు. చియా గింజలను ప్రతిరోజూ తినడం మంచిదేనా? అనే విషయంపై డైటీషియన్లు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. చియా గింజలు అంటే ఏమిటి? చియా సీడ్స్.. ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాలలో పెరిగే చియా మొక్క నుండి వస్తాయి. చియా సీడ్స్ నీటిని పీల్చుకుని వాటి పరిమాణం కంటే 10 నుండి 12 రెట్లు ఎక్కువగా వ్యాకోచిస్తాయి. వీటి ప్రత్యేకత ఇదే. నీటిలో కరిగే ఫైబర్ అధికంగా ఉండటం వల్లే ఈ సీడ్స్ ఇలా వ్యాకోచిస్తాయి. "వాడిన నూనెను మళ్ళీ వాడుతున్నారా? అయితే హాస్పిటల్ లో బెడ్ కన్ఫర్మ్!" అందుకే చియా సీడ్స్ మొక్కల ఆధారిత లేదా పాల పదార్థాలను చిక్కగా చేసి క్రీమీ పుడ్డింగ్‌గా మారుస్తాయి. చియా సీడ్స్ లలోని ఫైబర్ కారణంగానే ఇవి బరువు తగ్గడానికి, మలబద్ధకం నివారణకు సహాయపడతాయి. చియా గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? చియా గింజల్లో అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ప్రతి పోషకం దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చియా గింజలను ప్రతిరోజూ తినడం సురక్షితమేనా? చియా గింజలను ప్రతిరోజు తినడం సురక్షితమే అయినప్పటికీ, వాటిని తిన్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. "ఫైబర్ సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే, కానీ ఎక్కువ ఫైబర్ తింటే కొన్నిసార్లు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి" అని డాక్టర్ బియాస్ హెచ్చరించారు.

## వెనిగర్‌ని వాడేద్దాం

మార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. అలాంటప్పుడు.. వెనిగర్ కలిపిన నీటితో కూరగాయలు, ఆకుకూరలను శుభ్రం చేస్తే మంచి ఫలితం ఉంటుంది. కొత్తిమీర, పుదీనాను వెనిగర్ కలిపిన నీటిలో నానబెడితే.. ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. వంటలకు పులుపు కావాలంటే.. కొద్దిగా వెనిగర్‌ను వాడుకోవచ్చు. దీనివల్ల వంట రుచి తగ్గకుండా ఉంటుంది. ముఖ్యంగా సలాడ్లు, గ్రేవీ వంటకాల్లో వెనిగర్ బాగా ఉపయోగపడుతుంది. మాంసం మెత్తగా ఉడకాలంటే.. వెనిగర్‌ను వాడాల్సిందే. మాంసానికి కొద్దిగా వెనిగర్ రాయడం వల్ల ముక్కలు మెత్తబడుతాయి. త్వరగా ఉడుకుతాయి. అంతేకాదు.. మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, కొవ్వును తొలగించడంలోనూ వెనిగర్ సాయపడుతుంది. వెనిగర్‌తో మాంసం రుచి కూడా పెరుగుతుంది. కేవలం వంటలకు మాత్రమే కాదు.. వంటింటిని శుభ్రం చేయడంలోనూ వెనిగర్ ముందుంటుంది. కూరగాయలు తరిగే బోర్డ్, స్టీల్ పాత్రలు, గాజు వస్తువుల మీది మరకలు, దుమ్ము, నూనె జిడ్డును తొలగించడంలో వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. నీటిలో కొద్దిగా వెనిగర్ కలిపి.. ఆయా వస్తువులను తుడిస్తే తళతళా మెరిసిపోతాయి. వెనిగర్‌ను సరిగ్గా వాడితే.. వంట పనులు వేగంగా పూర్తవుతాయి.




# మార్కెట్

## విండోస్ 10 యూజర్లకు మైక్రోసాఫ్ట్ గుడ్‌న్యూస్..


### ఇలా చేస్తే మరో ఏడాది అప్‌డేట్స్..!

విండోస్ 10 ఆపరేటింగ్ సిస్టమ్ వాడుతున్న యూజర్లకు అలెర్ట్. ఈ ఏడాది అక్టోబర్ 14 తర్వాత నుంచి మైక్రోసాఫ్ట్ అప్‌డేట్స్, సెక్యూరిటీ ప్యాచ్‌లను నిలిపివేయనున్నట్లు ప్రకటించింది. ఇకపై ఈ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించి అన్ని సేవలు నిలిచిపోనున్నాయి. అయితే, ఇప్పటికప్పుడు యూజర్లు అందరూ భయపడాల్సిన అవసరమేమీ లేదు. సాధారణ ట్రిక్‌తో సంవత్సరం పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందే అవకాశం ఉన్నది. మైక్రోసాఫ్ట్ విండోస్ 10 యూజర్ల కోసం ఎక్స్‌టెండెడ్ సెక్యూరిటీ అప్‌డేట్స్ పేరుతో ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇప్పటికప్పుడు విండోస్ 11 ఆపరేటింగ్ సిస్టమ్‌కి మారకుండా, హార్డ్‌వేర్ సపోర్ట్ చేయని యూజర్లను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రోగ్రామ్‌ను తీసుకు వచ్చింది. వినియోగదారులు ఇందులో వినియోగదారులు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను పొందుతారు. అయితే, కొత్త ఫీచర్లు, టెక్ సపోర్ట్ మాత్రం ఉండదు. అయితే, ఈ సేవలను పొందేందుకు యూజర్లు 30 డాలర్లు (రూ.2500) ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. పీసీ బ్యాకప్ చేసి ఉంటే.. మైక్రోసాఫ్ట్ రివార్డ్ పాయింట్లు ఉంటే ఈ సేవలను మాత్రం ఉచితంగా పొందే అవకాశం ఉంది. ప్రస్తుతం మీరు వాడుతున్న విండోస్ 10 సిస్టమ్ వాడుతున్న అందరికీ మైక్రోసాఫ్ట్ ఉచితంగానే విండోస్ 11 ఉచితంగా ఇన్‌స్టాల్ చేసుకునేందుకు అవకాశం ఇస్తున్నది. 10 ఓఎస్‌ను కొనసాగించాలనుకునే వారికి ఈఎస్‌యూ తీసుకోవచ్చని టెక్ నిపుణులు పేర్కొంటున్నారు.




## 5 బ్యాంకులు ప్రైవేటీకరణ.. వాటాల విక్రయానికి రంగంలోకి కేంద్రం

బీవోఎం, ఐవోబీ, యూకో తదితర సంస్థలే గురి



న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్య క్రమేణా తగ్గిపోతున్నది. కుదిరితే వాటాల విక్రయాలు, కాకపోతే విలీనాలు. ఇదీ.. గత 11 ఏండ్లుగా సాగుతున్న తంతు. ఈ క్రమంలోనే ఇప్పుడు మరో 5 సర్కారీ బ్యాంకుల్లో వాటాల విక్రయానికి కేంద్రం సిద్ధమవుతున్నది. ఇందులో భాగంగానే మంగళవారం ఈ లావాదేవీల కోసం సాంకేతిక, న్యాయపరమైన సలహాదారులను నియమించేందుకు అంతర్గత మంత్రుల బృందం కూడా సమావేశమైనట్టు సమాచారం. ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి, పెట్టుబడులు-ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కార్యదర్శి తదితరులు ఇందులో పాల్గొన్నట్టు తెలుస్తున్నది. దీంతో ఇక క్షేత్రస్థాయిలో పని మొదలుకానుండగా.. వీలైనంత త్వరలోనే సదరు బ్యాంకుల్లో సర్కారీ వాటాలు తగ్గిపోనున్నాయి. అయితే ఆయా బ్యాంకుల్లో కేంద్రం 20 శాతం వరకు వాటాలను అమ్మకానికి పెట్టే అవకాశాలున్నట్టు తెలుస్తున్నది. ఈ బ్యాంకుల్లోనే.. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బీవోఎం), ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ (ఐవోబీ), యూకో బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకుల్లో వాటాల అమ్మకానికి కేంద్ర ప్రభుత్వం రెడీ అవుతున్నది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ), ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతుల ద్వారా వాటాలను ప్రభుత్వం విక్రయానికి పెట్టబోతున్నదని సంబంధిత వర్గాలు చెప్తున్నాయి. లావాదేవీల నిర్వహణకు మర్చంట్ బ్యాంకర్ల నియామకం జరిగితే.. నిధుల సమీకరణ ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని పేర్కొంటున్నాయి. వాటాల విలువ, ఎంత వాటా అమ్మేయాలి? కావాల్సిన పత్రాలు, వాటి ద్వారా అనుమతులు తీసుకోవడం ఇవన్నీ చకచకా జరిగిపోనున్నాయి. అన్నీ కుదిరితే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26), లేకుంటే ఎలాగైనా వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) వాటాల అమ్మకాలు కచ్చితంగా ఉంటాయని ప్రభుత్వ ఉన్నత వర్గాల ద్వారా తెలియవస్తున్నది. కాగా, రూ.2,000 కోట్లకు దిగువన ఉండే లావాదేవీలకు కొందరు మర్చంట్ బ్యాంకర్లు, ఆపై విలువైన లావాదేవీలకు మరికొందరిని నియమించవచ్చని అంచనా. ఆ రెండే.. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలను ప్రైవేటీకరించాలని మోదీ సర్కారు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తున్నది. 2021-22 కేంద్ర బడ్జెట్‌లోనే ఇందుకు ప్రణాళికల్ని కూడా పెట్టింది. కానీ ఇప్పటిదాకా అది కుదరలేదు. దీంతో త్వరలో రాబోయే వాటాల ఉపసంహరణలో ముందుగా ఈ రెండింటినే ప్రైవేటీకరణ దిశగా ముందుకు జరుపాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నట్టు చెప్తున్నారు. ఇప్పటికే ఐడీబీఐ బ్యాంక్‌ను ప్రైవేట్‌పరం చేయాలని చూస్తుండగా, ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్ఐసీ ద్వారా కేంద్రం పావులు కదుపుతున్న సంగతి విదితమే. బ్యాంక్‌లో ఎల్ఐసీతో ప్రభుత్వ వాటాను కొనిపించినది తెలిసిందే. ఈ క్రమంలో ఆ వాటాలను అమ్మేందుకు తీవ్రంగా కసరత్తులు చేస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. ఇక అంతకు ముందు ఆయా ప్రభుత్వ బ్యాంకులను ఎస్బీఐ, మరికొన్నింటిలో విలీనం చేసినదీ విదితమే.

## టాప్‌గేర్‌లో ఈవీల విక్రయాలు.. జూన్‌లో 28 శాతం వృద్ధి : ఫాడా వెల్లడి



ముంబై : దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రజల నుంచి విశేషస్పందన లభిస్తున్నది. గత నెలలో దేశీయంగా 1.80 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే నెలలో అమ్ముడైన వాహనాలతో పోలిస్తే 28.60 శాతం అధికమని ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్ల అసోసియేషన్ (ఫాడా) తాజాగా వెల్లడించింది. ఈ-ప్యాసింజర్ వాహనాలకు డిమాండ్ అధికంగా ఉండటం ఇందుకు కారణమని తెలిపింది. ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన అమ్మకాలు 7,323 యూనిట్ల నుంచి 13,178 యూనిట్లకు చేరుకున్నాయి. మొత్తం వాహన విక్రయాల్లో ప్యాసింజర్ వాహనాల వాటా 4.4 శాతానికి ఎగబాకింది. అలాగే 60, 550 యూనిట్ల ఎలక్ట్రిక్ త్రి-చక్ర వాహనాలు కాగా, 1,05,355 యూనిట్ల ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. కమర్షియల్ వాహనాలు ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి 1,146 యూనిట్లకు చేరుకున్నాయి. పెట్రోల్ ధరలు గరిష్ఠ స్థాయిలో ఉండటంతో వాహన కొనుగోలుదారులు ఈవీలపై ఆసక్తి చూపుతున్నారని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక స్కీంలు కూడా ఆకట్టుకుంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. చార్జింగ్ స్టేషన్లు అత్యధికంగా ఏర్పాటుకావడంతో చార్జింగ్ ఇబ్బందులు కూడా లేకుండా పోయాయన్నారు.

# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

### పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు

### సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చేయొద్దు

### అధికారులకు సిఎం చంద్రబాబు సూచన



అమరావతి,ఆగస్టు 5 : పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న ఆసరా పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు. ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటు-ంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. నేను 250 కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాంఅని సీఎం చంద్రబాబు తెలిపారు.

# అసంఘటిత కార్మికుల రక్షణకు చర్యలు

### పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాల నిర్మాణం

### కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

విజయవాడ,ఆగస్టు 5 : కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. భవన నిర్మాణ, ఇతర రంగాల కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక, కర్మాగార, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హజరైన మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు- చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీ-లతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టు-బడిదారుల్లో నమ్మకం పెరిగిందని, పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ వసూళ్ల శాతం పెంచటం దృష్టి సారించనున్నామని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తీసుకురానున్నామని తెలిపారు. ఆంధప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్స్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటు-పై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

### అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు

### గందరగోళం మధ్య తొలుత వాయిదా

### అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే

న్యూఢిల్లీ,ఆగస్టు 5 : రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటున్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు

# నేడు ఎపి కేబినేట్ సమావేశం

### ఉచిత బస్సు పథకంపై చర్చ

అమరావతి,ఆగస్టు 5 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది.. సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి ఆమోదం తెలపనుంది.. ముఖ్యంగా.. ఎంతోకాలంగా ఎదురుచూస్తోన్న మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది.. కేబినెట్ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా పేరు ఖరారు చేసి ప్రకటన చేయనుంది ప్రభుత్వం.. పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు.. నాలా చట్ట సవరణకు సంబంధించి కేబినెట్ లో చర్చిస్తారు.. ఎల్ఆర్ఎస్.. బీఆర్ఎస్ పై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.. సీఎం అండ్ టీం సింగపూర్ టూర్ పై చర్చించనుంది మంత్రివర్గం.. ఇక, కేబినెట్ సమావేశం తర్వాత తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు.. లిక్కర్ కేసులు.. నగదు బయట పడడం.. అరెస్ట్ లకు సంబంధించి కూడా చర్చించనున్నారు.. కాగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు సిద్ధమైంది కూటమి ప్రభుత్వం.. దీనిపై ఇప్పటికే అధికారులు ఎ-క్సై-÷-సజ్ పూర్తి చేశారు.. అంతర్రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడి-కై-నా మహిళలు జీరో టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటు-న్నారు.. మహిళా ఉద్యోగులు, ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం కల్పించబోతున్నారు.. మొత్తం బస్సుల్లో 74 శాతం బస్సులున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ కేటగిరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడించారు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించినా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది.

# స్మార్ట్ కార్డ్ తరహాలో రేషన్ కార్డు

### 25 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ

### రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే యోచన

### వయసుపైబడ్డ వృద్ధులకు, వికలాంగులకు ఇంటివద్దకే సరుకులు

### పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

విశాఖపట్నం,ఆగస్ట్5 : రాష్ట్రంలో మరింత కొత్తగా.. వినూత్నంగా రేషన్ కార్డ్స్ అందిస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ సరుకులను ఆగస్టు 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేస్తామని విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఏటీ-ఎం కార్టు సైజులో నూతన రేషన్ కార్డులు ఉండబోతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. కొన్ని మ్యాపింగ్ సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తున్నట్లు- పేర్కొన్నారు. రేషన్ షాపులు ద్వారా జీసీసీ ఉత్పత్తులు అందించే నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు. నాలుగు కోట్ల మందికి రేషన్ సరుకులు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్యాస్ రాయితీ విషయంలో కూడా డిజిటల్ వారెంట్ కూపన్ను అందిస్తున్నట్లు- తెలిపారు. మూడు రోజులు ఉత్తరాంధ్రలో పర్యటించినట్లు- మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు- చెప్పారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరుకులు అందజేస్తామని పేర్కొన్నారు. 65 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30వ తేదీ వరకు ఇంటివద్దకే సరకులు అందిస్తామని వివరించారు. ఎండీయూ వాహనాలు తొలగింపు విషయంలో సుమారు రూ.200 కోట్లు నష్టం జరిగిన ముందుకు వెళ్ళామని నాందెడ్ల మనోహర్ చెప్పుకొచ్చారు. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి, ఫేజ్ 2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించినట్లు- తెలిపారు. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నట్లు- తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాని ఆయన స్పష్టం చేశారు. అలాగే.. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెట్టినట్లు-, చట్టంలో మార్పులు కూడా తీసుకొచ్చినట్లు- ఆయన వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నెలలో 15 రోజుల పాటు- రేషన్ సరకులు అందజేస్తున్నామని చెప్పారు. 65 ఏళ్లు దాటిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి 30 వరకు ఇంటివద్దే అందిస్తున్నామని వివరించారు. విశాఖపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ సదస్సులో మంత్రి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగ్గా రేషన్ సరకులు అందజేసేందుకు సుమారు రూ.200 కోట్ల భారం పడినా ముందుకు వెళ్లాం. దీపం పథకం ద్వారా ఫేజ్-1లో కోటి మందికి ఫేజ్-2లో 95 లక్షల మందికి సబ్సిడీ అందించాం. ఫేజ్-3లో సాంకేతిక సమస్యలను అధిగమించి అర్హులందరికీ పథక ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటాం. గ్యాస్ డెలివరీ బాయ్స్ ప్రజల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- మా దృష్టికి వచ్చింది. దీనిపై ఇప్పటికే ఆయా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశాం. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలుంటాయి. లబ్ధిదారులకు గ్యాస్ రాయితీ జమ కాకపోతే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలి. ఆగస్ట్ 25 నుంచి స్మార్ట్ రేషన్‌కార్డులు అందజేస్తాం. రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై నిఘా పెంచాం.. చట్టంలోనూ మార్పులు తీసుకొచ్చాం. లీగల్ మెట్రాలజీ శాఖ కార్యకలాపాలను పెంచాం. గత సీజన్‌లో రైతుల నుంచి పూర్తిస్థాయిలో ధాన్యం సేకరించి రూ.12వేల కోట్లు- చెల్లించాం. ఏఐ సహాయంతో పౌర సరఫరాల శాఖలో డేటా అనాలసిస్ చేస్తున్నాం.. సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నాం. ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించేందుకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేయాలని నాదెండ్ల మనోహర్ అన్నారు.



# 2026 హజ్ యాత్రకు సన్నాహాలు

### ఒక్కొక్కరికి లక్ష సాయం కోసం హజ్ కమిటీ విజ్ఞప్తి

విజయవాడ,ఆగస్టు 5 : 2026 హజ్ యాత్ర కోసం విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునఃకేటాయింపు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం సమాజం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ- చైర్మన్ షేక్ హసన్ భాషా తెలియజేశారు. మంగళవారం విజయవాడలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం విడుదల చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. దానికి సంబంధించిన మార్గదర్శకాలను పేర్కొంటూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. 2025 సంవత్సరానికి విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ఎంచుకున్న తరువాత హైదరాబాద్ ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్రకు వెళ్లిన 72 మంది యాత్రికులకు ఒక్కొక్కరికి రూ. 1,00,000 ల ఆర్థిక సహాయం మంజూరు చేసి విడుదల చేయవలసిందిగా కోరుచున్నమన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మరింత మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ ను ఎంచుకునేలా ప్రోత్సహించడంలో సహాయ పడుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో 2025 హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రికి రాష్ట్ర ముస్లిం సమాజం కృతజ్ఞతలు తెలిజేస్తుందన్నారు. 2025 సంవత్సరానికి రాష్ట్రం నుండి మొత్తం 1,618 హజ్ యాత్రికులు వెళ్లగా, రాష్ట్ర ప్రభుత్వం చేసిన విస్తృత ఏర్పాట్లతో వారి యాత్ర ఆధ్యాత్మికంగా, సంతృప్తికరంగా సాగిందన్నారు. విజయవాడ లేదా గుంటూరు పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారి పక్కన 5 నుండి 6 ఎకరాల స్థలాన్ని శాశ్వత హజ్ హౌస్ నిర్మాణం కోసం ఈఉఆ ద్వారా కేటాయించవలసిందిగా కోరుచున్నామన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ- కి తగిన బడ్జెట్ నిధులు కేటాయిస్తే దానిని దేశంలో ఆదర్శవంతంగా ఉండేలా చేస్తామన్నారు.

# విద్యుత్ తీగ పడి యువరైతు దుర్మరణం

భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 5 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఓ యువకుడు పొలానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా విద్యుత్ తీగలు తగలడంతో వాహనంతో సహా దగ్ధమై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందు గ్రామానికి చెందిన పర్సిక రాజు(35) అనే వ్యక్తి తన బైక్ వెళ్తుండగా గ్రామ శివారులో అతడిపై విద్యుత్ తీగ పడింది. బైక్ తో సహా అతడు కాలిపోవడంతో ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. విద్యుత్ అధికారులు కరెంట్ సరఫరా నిలిపివేశారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని శవ పరీక్ష నిమిత్తం గుండాల ప్రభుత్వాత్రికి తరలించారు. మంటల్లో కాలిపోతున్న యువకుడిని చూసి కుటు-ంబ సభ్యులు, బంధువుల బాధపడే తీరు అందరినీ కలిచి వేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియా వైరల్ గా మారింది.

# ఆరులైన్ల రహదారిగా విజయవాడ హైవే

### కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి

### తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్5 : మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు- ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

హీరోయిన్ మృణాళ్ ఠాకూర్ ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజెంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.



## లైగర్‌లో అనవసరంగా నటించా : అనన్య పాండే

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలింగ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. హిట్ అయ్యుంటే వేరేలా చెప్పుకునేవారని అభిప్రాయాలని వ్యక్తపరుస్తున్నారు. కాగా అనన్య పాండే ఈ ఏడాది నెట్‌ఫ్లిక్స్‌లో కంట్రోల్ అనే అద్భుతమైన సినిమాతో ముందుకు వచ్చింది. దీనికి విమర్శకుల నుండి ప్రశంసల జల్లు కురిసింది.






## అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ

మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.




## విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.




## భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్

బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.



## మృణాల్ ప్రేమలో ధనుష్

### చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. జూలై 3న, రచయిత్రి–నిర్మాత కనికా ధిల్లన్ ధనుష్ తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు– చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ చేసిన ఫొటోల్లో మృణాల్, ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫొటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు ధనుష్ కానీ, మృణాల్ కానీ ఈ వార్తలపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం వీరిద్దరిపై రకరకాల కామెంట్లు– కొనసాగుతున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com

# అక్షర్ పటేల్ రీఎంట్రీ.. కరుణ్ నాయర్‌పై వేటు!!

స్పోర్ట్స్

## వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ లో పలువురికి ఉద్వాసన పలికే చాన్స్



ఇంగ్లండ్ పర్యటనను విజయంతో ముగించిన టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసుకుంది. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యఛేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఇంగ్లండ్ పర్యటన అనంతరం టీమిండియాకు 35 రోజుల విశ్రాంతి లభించనుంది. ఆసియా కప్ 2025 వరకు టీమిండియాకు మ్యాచ్‌లు లేవు. ఆ తర్వాత వెస్టిండీస్‌తో అక్టోబర్‌లో సొంతగడ్డపై రెండు టెస్ట్‌ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం ఎంపికయ్యే భారత జట్టులో మార్పులు జరిగే అవకాశం ఉంది. భారత పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో బరిలోకి దిగుతుంది. ఈ క్రమంలోనే అక్షర్ పటేల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్ గడ్డపై అద్భుతంగా రాణించిన రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్‌లతో పాటు కుల్దీప్ యాదవ్ జట్టులో కొనసాగనున్నారు. బంగారం లాంటి అవకాశాన్నిచేజార్చుకున్న కరుణ్ నాయర్‌పై వేటు పడనుంది. 8 ఏళ్ల తర్వాత భారత జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ 8 ఇన్నింగ్స్‌ల్లో 25.62 సగటుతో 205 పరుగులే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. మరోవైపు సాయి సుదర్శనత్ అతని కంటే మెరుగైన ప్రదర్శన కనబర్చాడు. దాంతో వెస్టిండీస్‌తో సిరీస్‌కు ఎంపిక చేసే జట్టులో కరుణ్ నాయర్‌పై వేటు పడే ఛాన్స్ ఉంది. అతని స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ జట్టులోకి రీఎంట్రీ ఇవ్వవచ్చు. అతనికి భారత గడ్డపై మెరుగైన రికార్డ్ ఉంది. పైగా జట్టులో చోటు కోసం అతను మరింత ఫిట్‌గా తయారయ్యాడు. ఇంగ్లండ్ గడ్డపై అవకాశం అందుకోని అభిమన్యు ఈశ్వరన్‌ను పరిగణలోకి తీసుకోవచ్చు. తీవ్రంగా గాయపడిన రిషభ్ పంత్ కూడా కోలుకొని జట్టులోకి రానున్నాడు. రిజర్వ్ వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ కొనసాగనున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ సిరీస్‌ను విశ్రాంతి ఇవ్వవచ్చు. ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్, ప్రసిథ్ కృష్ణలు జట్టులో కొనసాగనున్నారు.

వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడే భారత జట్టు(అంచనా)
శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(కీపర్), ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, ప్రసిథ్ కృష్ణ



## మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్

ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న %ఎxూ% రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో %+ూాు% కన్సర్ట్ తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే స్టేడియంలో %+ూాు% కన్సర్ట్, %+ూాు% కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో %+ూాు% కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.

## మళ్లీ బ్యాట్ పట్టిన సూర్యకుమార్

భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొన్ని రోజుల కిందట స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. త్వరలోనే ఆసియా కప్ 2025 జరగనున్న తరుణంలో టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చింది. సర్జరీ తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొదటిసారి ప్రాక్టీస్ కోసం వచ్చాడు. గత వారం సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడని తెలిసింది. దాంతో ఆసియా కప్ టోర్నీకి సూర్య అందుబాటులో ఉంటాడని తేలడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలలో జర్మనీలో ఈ సూర్యకుమార్‌కు స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ జరిగిందని తెలిసిందే. సూర్యకుమార్ యాదవ్ కడుపు దిగువ కుడి భాగంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ నుంచి కోలుకుంటున్నాడు. సర్జరీ తరువాత కొన్ని రోజుల నుంచి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సూర్య ఉన్నాడు. సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే ఆసియా కప్ కి ముందు అతను జట్టుతో చేరనున్నాడని కన్ఫామ్ అయింది. ఈసారి ఆసియా కప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నిర్వహించాలని ఏసీసీ ఇటీవల ప్రకటించింది. మొదట ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ కమ్ బ్యాక్ చేయాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ వచ్చే ఏడాది వరకు వాయిదా పడింది. దాంతో టీ20 కెప్టెన్ సూర్య నేరుగా ఆసియా కప్‌లో ఆడనున్నాడు. సూర్యను దిలీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ జట్టులో కూడా చేర్చారు. కానీ స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌ను వదులుకోవలసి వచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్తాన్ తో ఆడవద్దని టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి తోడు ఇటీవల జరిగిన రిటైర్డ్ క్రికెటర్ల లెజెండ్స్ టోర్నీలో సెమీఫైనల్లో పాకిస్తాన్ తో తాము ఆడే ప్రసక్తి లేదని భారత ఆటగాళ్లు స్పష్టం చేశారు. వారి నిర్ణయాన్ని స్పాన్సర్లు సైతం స్వాగతించారు. దాని ఫలితంగా పాకిస్తాన్ జట్టు నేరుగా ఫైనల్ చేరింది. అదే సమయంలో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటన రావడంతో పాకిస్తాన్ తో మ్యాచులు ఆడటం అవసరమా.. ఆ దేశాన్ని మరింత దెబ్బకొట్టాలన్న డిమాండ్ వచ్చింది. భారత ప్రజల ప్రాణాలు తీసిన నేరస్తులు పాకిస్తాన్ ఉగ్రవాదులు అని, అలాంటి దేశంతో మ్యాచులు ఆడటం వృథా అని కొందరు.. జాతీయ భద్రతకే ముప్పు కలిగించిన దేశంతో ఏ టోర్నీల్లోనూ పాల్గొనవద్దన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి. భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ ఆసియా కప్ ద్వారా జట్టులోకి తిరిగి రానున్నాడు. ఇదే ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పై వివాదం చెలరేగింది. కొంతమంది ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తున్నారు. పాకిస్తాన్‌తో ఆడి వారిని వీలుచిక్కినప్పుడల్లా చిత్తుగా ఓడించాలని మరికొందరు కోరుకుంటున్నారు.



## సిరాజ్ టీమిండియా మెక్‌గ్రాత్

### వెంకటపతి రాజు ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యఛేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు. హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం. యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.'అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.

## బౌలింగ్ లోనే కాదు మాటల్లోనే మనోడు తోపే

భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన ప్రతిష్ఠాత్మక ఆండర్సన్-టెండూల్కర్ టెస్ట్ సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి, టీమిండియాను గెలిపించిన బౌలర్లలో మహ్మద్ సిరాజ్ ముందున్నాడు. అయితే సిరీస్ గెలిచిన ఆనందంలో ఉన్న సిరాజ్‌ను ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు, సిరాజ్ చాలా కూల్‌గా, స్ట్రైట్ ఫార్వార్డ్‌గా సమాధానం ఇచ్చి తన నోరు మూయించాడు. ఓవల్ టెస్టులో ఇంగ్లాండ్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి, సిరీస్‌ను 2-2తో సమం చేసిన తర్వాత, మహ్మద్ సిరాజ్ ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారాడు. ఈ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ చేసి, చివరి మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి టీమ్ ఇండియాను గెలిపించాడు. మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి ప్రెస్ కాన్ఫరెన్స్‌కు వచ్చిన సిరాజ్‌కు ఒక జర్నలిస్ట్ నుండి ఊహించని ప్రశ్న ఎదురైంది. ఈ సిరీస్ గురించి అడిగితే బాగుండేది కానీ, జర్నలిస్ట్ మాత్రం గతంలో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ గురించి అడిగాడు. ఆ ప్రశ్న విన్న సిరాజ్ నవ్వుతూ చాలా ప్రశాంతంగా.. "సార్, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కూడా నేను 20 వికెట్లు తీశాను. ఆ సిరీస్‌లో జస్సీ భాయ్ అద్భుతంగా బౌలింగ్ చేస్తుంటే, నా పని తనకు సహకారం అందించడమే" అని చెప్పాడు. సిరాజ్ ఇచ్చిన ఈ కౌంటర్ జవాబుతో ఆ జర్నలిస్ట్ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయాడు. ఈ సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో సిరాజ్ అభిమానులు అతడి తెలివైన సమాధానానికి ఫిదా అయ్యారు. ఓవల్ టెస్టులో ఐదు వికెట్లు తీసిన సిరాజ్, ఈ సిరీస్‌లో మొత్తం 23 వికెట్లు పడగొట్టి, సరికొత్త రికార్డును సృష్టించాడు. విదేశీ గడ్డపై ఒక టెస్ట్ సిరీస్‌లో 20 కన్నా ఎక్కువ వికెట్లు తీసిన మూడవ భారత బౌలర్‌గా నిలిచాడు. అంతకుముందు ఈ ఘనత కపిల్ దేవ్, జస్ప్రీత్ బుమ్రా మాత్రమే సాధించారు. సిరాజ్ అంకితభావం, కష్టపడే తత్వాన్ని చూసి మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ చాలా సార్లు మెచ్చుకున్నారు. టీమ్ కోసం సిరాజ్ తన సర్వస్వాన్ని పణంగా పెడతాడని కోహ్లీ ఇప్పటికే చాలా సందర్భాల్లో చెప్పారు. ఈ సిరీస్‌లో సిరాజ్ చేసిన ప్రదర్శన కోహ్లీ మాటలను నిజం చేసింది. ఓవల్ టెస్ట్ చివరి రోజు, ఇంగ్లాండ్ గెలవడానికి కేవలం 6 పరుగులు కావాల్సిన సమయంలో, సిరాజ్ గస్ అట్కిన్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. అంతకుముందు నాలుగో రోజు క్యాచ్ మిస్ చేసినందుకు విమర్శలు ఎదుర్కొన్న సిరాజ్, ఈ బౌలింగ్‌తో తనపై వచ్చిన విమర్శలన్నింటికీ సమాధానం ఇచ్చాడు. చివరి సెషన్‌లో సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ కలిసి ఇంగ్లాండ్ బ్యాటింగ్‌ను కూల్చి, మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పారు.

## ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది





టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు.." అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ "బి యువర్ ఓన్ షుగర్ డాడీ" అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో 'షుగర్ డాడీ' అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.